


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :49 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ 21 శుక్రవారం నవంబర్ 2025



# అగ్రిటెక్‌పై రైతుల్లో చైతన్యం తీసుకువద్దాం

-వ్యవసాయంలో పంచ సూత్రాలపై ఏడు రోజులపాటు కార్యక్రమాలు

-వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులతో టెలీకాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు

2

వ్యవసాయ రంగంలో సమూల మార్పుల ద్వారా సాగును లాభసాటిగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలను చేపడుతోంది. ఇందులో భాగంగా పంచ సూత్రాల ద్వారా రైతులకు మేలు చేసే కార్యక్రమాలపై దృష్టి సారించింది. ఈ క్రమంలో ఈ నెల 24 నుంచి కార్యక్రమాలు చేపట్టనుంది. 24వ తేదీ నుంచి 29వ తేదీ వరకు ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రతి రైతు ఇంటికి వెళ్లనున్నారు. డిసెంబర్ 3వ తేదీన రైతు సేవా కేంద్రాల పరిధిలో వర్క్‌షాపులు చేపట్టనున్నారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ రంగాలు, మార్కెటింగ్ శాఖ అధికారులు పాల్గొననున్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులతో పాటు రైతు సేవా కేంద్రాల సిబ్బందితో సహా 10 వేల మందితో ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.

## ముఖ్యమంత్రి షాద్ నగర్ ప్రజల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించండి.

### తెలంగాణ జాగృతి అధినేత్రి కల్వకుంట్ల కవిత.

షాద్ నగర్ ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిని సందర్శించిన కవిత.

ఆసుపత్రి అభివృద్ధి నిధులు లేవని ఆవేదన

రోగులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందనీ హితవు

పెచ్చులూడి అరకుర వసతులతో సర్కార్ దవాఖాన.

వంద పడకల ఆసుపత్రికి సేవలను మార్చాలని కవిత డిమాండ్.

లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు నిర్మాణం పై అసంతృప్తి

తెలంగాణ జాగృతి జనం బాటలో పర్యటించిన కవిత.

2



## బండి సంజయ్, కేటీఆర్‌లకు హైకోర్టులో భారీ ఊరట

-ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంలో బండి సంజయ్‌పై కమలాపూర్ పీఎస్‌లో కేసు నమోదు

- కేసును కొట్టివేస్తూ హైకోర్టు ఉత్తర్వులు

-కోడ్ ఉల్లంఘించిన అంశంలో కేటీఆర్‌పై నమోదైన కేసు కొట్టివేసిన హైకోర్టు

2





కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌లకు తెలంగాణ రాష్ట్ర హైకోర్టులో ఊరట లభించింది. వారిపై నమోదైన కేసులను న్యాయస్థానం కొట్టివేసింది. 2023లో పదో తరగతి ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంలో బండి సంజయ్‌పై కమలాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాగా, ఎన్నికల కోడ్ ఉల్లంఘించారనే ఆరోపణలతో కేటీఆర్, గోరటి వెంకన్నలపై సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. రాజకీయ కక్షల కారణంగానే కేంద్ర మంత్రిపై కేసు నమోదు చేశారని బండి సంజయ్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలియజేశారు. కేసు నమోదులో సరైన సెక్షన్లు, దర్యాప్తులో పూర్తి వివరాలు లేవని పేర్కొన్న హైకోర్టు, ఈ కేసును కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## కేంద్రంపై సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ఫైర్

-కోర్టు తీర్పులకు వ్యతిరేకంగా చట్టాలు తేవడంపై అసహనం

-పార్లమెంట్ కు ఆ అధికారం లేదన్న చీఫ్ జస్టిస్ -ట్రైబ్యునళ్ల సంస్కరణ చట్టాన్ని తప్పుబట్టిన సీజేఐ



కోర్టు తీర్పులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం చట్టాలు తీసుకురావడాన్ని అత్యున్నత న్యాయస్థానం తప్పుబట్టింది. కోర్టు తీర్పులను పక్కనబెట్టే అధికారం పార్లమెంట్ కు లేదని పేర్కొంది. ఈమేరకు 2021 లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ట్రైబ్యునళ్ల సంస్కరణ చట్టంపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ చట్టంతో ఫిల్మ్ సర్టిఫికేషన్ ట్రైబ్యునల్‌తో పాటు పలు ట్రైబ్యునళ్లు రద్దయ్యాయని మద్రాస్ బార్ అసోసియేషన్ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.ట్రైబ్యునళ్ల సంస్కరణ చట్టం అమలును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో వాదనలు వినిపించింది. ఈ పిటిషన్ విచారణ సందర్భంగా సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో న్యాయస్థానం కొట్టివేసిన చట్టాలకు.. వాటి నిబంధనల్లో స్వల్ప మార్పులు చేసి కొత్త చట్టాలు తీసుకురావడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. ఈ కేసును విస్తృత ధర్మాసనానికి బదిలీ చేయాలని ప్రభుత్వం తరఫున వాదనలు వినిపిస్తున్న న్యాయవాది కోరగా.. సీజేఐ ఆగ్రహం వ్యక్తం చేశారు.కేసు ప్రాధాన్యతను బట్టి అవసరమైతే తామే విస్తృత ధర్మాసనానికి బదిలీ చేస్తామని చెప్పారు. దీంతో ప్రభుత్వ న్యాయవాది విచారణకు వాయిదా కోరగా సీజేఐ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'నేను పదవీ విరమణ పొందే వరకూ ఈ కేసులో తీర్పు రావద్దని కోరుకుంటున్నారా?' అంటూ ప్రభుత్వ న్యాయవాదిని నిలదీశారు. కేంద్ర ప్రభుత్వం కోర్టు తీర్పులను ఉల్లంఘించడం సరికాదని పేర్కొంటూ.. ట్రైబ్యునళ్ల సంస్కరణ 2021 చట్టంలోని కీలక నిబంధనలను కొట్టివేస్తూ సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ తీర్పు వెలువరించారు.

## ఇంటర్నేషనల్ ఫిలిమ్ ఫెస్టివెల్‌లో బాలకృష్ణకు అరుదైన గౌరవం

2






## ముఖ్యమంత్రిగా 10వ సారి ప్రమాణస్వీకారం చేసిన

# నితీశ్ కుమార్...

### 27మంది మంత్రులు కూడా ప్రమాణం

### ప్రమాణం చేయించిన గవర్నర్

### హాజరైన మోడీ, అమిత్ షా, చంద్రబాబు

పాట్నా,నవంబర్ 20( :

బిహార్ సీఎంగా జేడీయూ అధినేత నితీశ్ కుమార్ గురువారం ప్రమాణస్వీకారం చేశారు. సిఎంగా ఆయన ప్రమాణస్వీకారం చేయడం ఇది పదోసారి. పట్నాలోని గాంధీ మైదానంలో నితీశ్‌తో పాటు 27 మంది మంత్రులు ప్రమాణస్వీకారం చేయగా.. సామ్రాట్ చౌదరీ, విజయ్ కుమార్ సిన్హాలకు డిప్యూటీ సీఎం పదవులు దక్కాయి. గవర్నర్ అరీఫ్ మహ్మద్ ఖాన్ సిఎం, మంత్రులతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తదితరులు హాజరయ్యారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అదరగొట్టింది. మొత్తం 243 అసెంబ్లీ సీట్లకు నితీశ్ కుమార్ నేతృత్వంలో ఎన్డీయే ఏకంగా 202 సీట్లు దక్కించుకుంది. బీజేపీ 101 సీట్లలో పోటీ చేసి 89 చోట్ల గెలుపొందింది. 101 సీట్లలోనే పోటీ చేసిన జేడీయూ 85 చోట్ల విజయం సాధించింది. తాజాగా ప్రమాణస్వీకారం చేసిన 27 మంత్రుల్లో.. 14 మంది బీజేపీ నుంచి కాగా, 9 మంది జేడేయూకు చెందిన నేతలు. బిహార్‌లో సీఎం నితీశ్ కుమార్ దాదాపు 19 ఏళ్లు పదవిలో ఉన్నారు. 2000 సంవత్సరంలో ఏడు రోజులు మాత్రమే సీఎంగా పని చేశారు. ఇప్పుడు ఎన్డీయే కూటమి మళ్లీ ఆయనకే పగ్గాలు అప్పగించడంతో పదోసారి సీఎంగా ప్రమాణం చేశారు. పదోసారి బిహార్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన నితీశ్ కుమార్‌కు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. 'సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన నితీశ్ కుమార్‌కు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. నితీశ్ రాజకీయంలో ఎంతో అనుభవం ఉన్న నాయకుడు. రాష్ట్రంలో మంచి పాలన అందించిన వ్యక్తి అనే అద్భుతమైన రికార్డు ఆయనకు ఉందని ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు.



## తక్షణమే అఫిడవిట్ దాఖలు చేయాలి

### - స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



ఫిరాయింపు ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్‌లకు సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మరోసారి నోటీసులు జారీ చేశారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై వివరణ కోరుతూ ఆయన ఈ నోటీసులు జారీ చేశారు. తక్షణమే అఫిడవిట్ దాఖలు చేయాలని పేర్కొన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ గతంలో నోటీసులు జారీ చేయగా, సమాధానం ఇచ్చిన 8 మందిపై విచారణ కొనసాగుతోంది. దానం నాగేందర్, కడియం శ్రీహరి మాత్రం సమాధానం ఇచ్చేందుకు మరికొంత సమయం కావాలని కోరారు.ఈ రోజుతో 8 మంది ఎమ్మెల్యేలకు చెందిన పిటిషన్లపై విచారణ పూర్తి కానుంది. ఈ నేపథ్యంలో సభాపతి వారిద్దరికి మరోసారి నోటీసులు జారీ చేశారు. తక్షణమే అఫిడవిట్ దాఖలు చేయాలని అందులో పేర్కొన్నారు. విచారణ పూర్తయిన ఎమ్మెల్యేలకు సంబంధించి న్యాయ సలహాలు, సూచనలు తీసుకున్న తర్వాత సభాపతి నిర్ణయం ప్రకటించే అవకాశం ఉంది.

# ముఖ్యమంత్రి షాద్ నగర్ ప్రజల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించండి.

అక్షర విజేత షాద్నగర్.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చేది అత్యంత నిరుపేదలే.. వారి ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించి ఈ ప్రాంత ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని తెలంగాణ జాగృతి అధినాయకురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిని ఆమె సందర్శించారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో జనం బాట కార్యక్రమంలో భాగంగా కల్వకుంట్ల కవిత ఆసుపత్రిని సందర్శించారు. ఆస్పత్రి వైద్యులతో సిబ్బందితో పాటు రోగులను అడిగి పలు విషయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక మీడియాతో కవిత మాట్లాడుతూ.. ఆసుపత్రిలో వైద్య సేవల స్థాయిని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రోగుల తాకిడి ఎక్కువగా ఉందని ప్రభుత్వ ఆసుపత్రికి కేవలం నిరుపేదలు మాత్రమే వస్తారని అలాంటి పేదలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలంటే సకల సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.
షాద్ నగర్ ప్రభుత్వాసుపత్రిలో భవనం పెచ్చులూడిపోతుందని, ఎప్పుడు కురుస్తుందో తెలియదని వెంటనే దీనిని వంద పడకల ఆసుపత్రికి నూతన భవనంలో వైద్య సేవలను బదిలీ చేయాలని ఆమె ప్రభుత్వాన్ని ని డిమాండ్ చేశారు.

**ఆసుపత్రి అభివృద్ధి నిధులు రావడం లేదు..**

రోగుల తాకిడి ఎక్కువగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో అభివృద్ధి నిధులు ప్రభుత్వం ద్వారా రావడంలేదని దీంతో అరకొర వసతులతో సదుపాయాలతో పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం లభించడం లేదని కవిత విమర్శించారు. ఇక్కడ రోగులకు మందులు ఇవ్వాలన్న లేక అనేక సదుపాయాలు కల్పించాలన్న నిధులు ఎంతో ముఖ్యమని ప్రభుత్వం ఆ దిశగా దృష్టిని సాటించాలని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆమె డిమాండ్ చేశారు. తను ఈ ఆస్పత్రి సందర్శించాక తను రెండు విషయాలు గుర్తించడం జరిగిందని శిథిలమైన భవనాన్ని వెంటనే వంద పడకల ఆసుపత్రికి మార్చాలని, అదేవిధంగా నాణ్యమైన వైద్య సేవల కోసం సిబ్బంది సంఖ్య పెంచాలని ఆమె కోరారు. గత నెల ఆసుపత్రిలో 120 ప్రసవాలు జరిగాయని, గైనకాలజిస్టుల కొరత ఉందని ఆరు మందికి ఒకరే ఉన్నారని పేర్కొన్నారు. 28 మంది సిబ్బందికి 12 మంది ఉన్నారని ఈ స్థాయి పెంచాల్సిన అవసరం ఉందన్నారు.

**షాద్ నగర్ నియోజకవర్గంలో పర్యటన కొనసాగుతోంది..**

షాద్ నగర్ నియోజకవర్గంలో జనం బాట కార్యక్రమం కొనసాగుతుందని కవిత స్పష్టం చేశారు. తెలంగాణ జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా తాను శేరిలింగంపల్లి చేవెళ్ల రాజేంద్రనగర్ తదిత నియోజకవర్గాల్లో పర్యటించడం జరిగిందని ఇప్పుడు షాద్ నగర్ నియోజకవర్గంలో కూడా పర్యటించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో ముఖ్యమైన లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు అక్కడ ఎలాంటి పనులు చేపట్టలేదని అందుకే అక్కడికి వెళ్లలేదని త్వరలోనే వాటి వివరాలు సేకరించి లక్ష్మీదేవి పల్లి గురించి మాట్లాడతానని మీడియాకు తెలిపారు. కవిత వెంట స్థానిక నాయకులు పాండురంగారెడ్డి, సీమ రమేష్, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు..



# పేదల సొంతింటి కల నిజం చేస్తున్నాం

**- ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**

**ఇళ్లు కట్టుకునే లబ్ధిదారులకు సాంక్షన్ ఉత్తర్వులు అందించిన ఎమ్మెల్యే**

**కందుకూరు అర్బన్ పరిధిలో 417 ఇళ్లు మంజూరు- రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారుల ఎంపిక**

**అనుభవజ్ఞుడు చంద్రబాబు పాలనలో అంతా మంచే జరుగుతోంది**













కందుకూరు
పేదల సొంతింటి కలలు నిజం చేయటంలో భాగంగా, కూటమి ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారులను ఎంపిక చేసి, ఇళ్లు మంజూరు చేస్తోందని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కందుకూరు అర్బన్ పరిధిలో 417 మందికి ప్రభుత్వం తరఫున ఇళ్లు మంజూరు కాగా, అందుకు సంబంధించిన సాంక్షన్ ఉత్తర్వులను ఎమ్మెల్యే స్వయంగా లబ్ధిదారులకు అందజేశారు. పట్టణంలోని బృందావనం, కోటారెడ్డి నగర్ 1,2 సచివాలయాల పరిధిలో గురువారం జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే నాగేశ్వరరావు హాజరయ్యారు. మున్సిపల్ కమిషనర్ కే. అనూష, హౌసింగ్ ఈఈ మాధవరావు, డి ఈ నారాయణ, తహసిల్దార్ లావణ్యతో కలిసి లబ్ధిదారులకు అనుమతి పత్రాలు అందించారు.
ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ 2014-19 మధ్య టిడిపి ప్రభుత్వంలో పేదల కోసం టిడ్కో ఇళ్లను కట్టించిన సంగతిని గుర్తు చేశారు. కందుకూరు పట్టణంలో 1400 కుటుంబాలు, టిడ్కో ఇళ్లల్లో కాపురం ఉంటున్నారని చెప్పారు. తర్వాత వచ్చిన వైసిపి ప్రభుత్వం కనీసం 10% పనులు పూర్తి చేయలేకపోయిందని విమర్శించారు. ఊరికి దూరంగా వాగులు, వంకల్లో ఇచ్చిన ఇళ్ల స్థలాలు నిరుపయోగంగా ఉన్నాయన్నారు. వైసిపి హయాంలో నిర్మించిన కాలనీ ఇళ్లకు బిల్లులు మధ్యలో ఆపేసిన చరిత్ర జగన్మోహన్ రెడ్డిదని ఎమ్మెల్యే నాగేశ్వరరావు విమర్శించారు.
ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా లబ్ధిదారుల ఎంపిక జరుగుతోందని , సొంత స్థలాలు ఉండి ఇల్లు లేని వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు సూచించారు. లబ్ధిదారుల ఎంపికలో ఏవైనా సమస్యలు ఉంటే, వారికి అన్యాయం జరగకుండా రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ అధికారులు కలిసి పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. సొంతగా స్థలాలు లేని వారికి పట్టణాల్లో రెండు సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్లు చొప్పున ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని తెలిపారు. అవసరమైతే ప్రైవేటు భూమిని కొనుగోలు చేసి ఇళ్ల స్థలాలు ఇస్తామని నాగేశ్వరరావు తెలియజేశారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనకు, ప్రస్తుత చంద్రబాబు నాయుడు పాలనకు మధ్య వ్యత్యాసాన్ని ప్రజలు గుర్తించాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కోరారు. అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి సారథ్యంలో రాష్ట్రం అన్ని విధాలా వేగంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏ.ఈ ఇంటూరి సుబ్బారావు పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, రాష్ట్ర విద్యాశాఖ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉన్నం వీరాస్వామి, ఉప్పుటూరి శ్రీనివాస్ రావు, కంద్రా మాల్యాద్రి, చదలవాడ కొండయ్య, కల్లూరి శైలజ, మహర్షి శ్రీను, చనమాల శ్రీధర్, గేరా నరేష్, దాసరి ప్రమోద్, శ్యామ్ పాలేటి కోటేశ్వరరావు, వడ్డెళ్ళ రవిచంద్ర, బెజవాడ ప్రసాద్, గడ్డం మాలకొండయ్య, కూనం నరేంద్ర ముచ్చు వేణు, గుమ్మా శివ, వలేటి వెంకటేశ్వర్లు, వడ్లమూడి చెంచు నారాయణ, యోగేశ్వరరావు, మంచిరాజు మురళి, మేడ మల్లికార్జున, చుండూరి శ్రీను, సవిడిబోయిన వెంకటకృష్ణ, అత్తోట మాల్యాద్రి, మురారి శెట్టి వెంకట సుధీర్, కొత్తూరు వెంకట సుధాకర్, షేక్ రూబీ, జియావుద్దీన్, కొచ్చర్ల తనూజ్ కుమార్, పరుసు నాగేశ్వరరావు, నగర జయకృష్ణ అన్ని వార్డు అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు, కూటమి నేతలు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు..

# బండి సంజయ్, కేటీఆర్‌లకు హైకోర్టులో భారీ ఊరట

మరోవైపు, 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారనే ఆరోపణలతో కేటీఆర్, గోరటి వెంకన్నలపై కేసు నమోదైంది. ప్రభుత్వ పథకాల గురించి గోరటి వెంకన్న సచివాలయం ఎదురుగా ఉన్న అమరవీరుల జ్యోతి వద్ద కేటీఆర్‌ను ఇంటర్వ్యూ చేశారని, అనుమతి లేకుండా డ్రోన్ ఎగురవేశారని పోలీసులు పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీకి లబ్ధి చేకూర్చే విధంగా ఇంటర్వ్యూ ఉందని ఎఫ్ఐఆర్‌లో పొందుపరిచారు. అయితే రాజకీయ లబ్ధి కోసం ఈ కేసు నమోదు చేశారని కేటీఆర్ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. ఇరువైపుల వాదనలు విన్న ధర్మాసనం వారిపై నమోదైన కేసును కొట్టివేసింది

# ఇంటర్నేషనల్ ఫిలిమ్ ఫెస్టివెల్‌లో బాలకృష్ణకు అరుదైన గౌరవం

గోవా వేదికగా జరుగుతున్న 56వ ఇంటర్నేషనల్ ఫిలిమ్ ఫెస్టివెల్ ఆఫ్ ఇండియా వేడుకలో ప్రముఖ సినీ నటుడు నందమూరి బాలకృష్ణను సత్కరించారు. నటుడిగా 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా బాలకృష్ణకు ఈ అరుదైన గౌరవం లభించింది. గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజు, కేంద్ర సమాచార, ప్రసార శాఖ సహాయ మంత్రి మురుగన్, గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ ఆయనను శాలువాతో కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. ఈరోజు వైభవంగా ప్రారంభమైన ఇంటర్నేషనల్ ఫిలిమ్ ఫెస్టివెల్ ఈ నెల 28వ తేదీ వరకు కొనసాగనుంది. ప్రారంభ వేడుకకు నటుడు అనుపమ్ ఖేర్ తదితరులు హాజరయ్యారు. ముగింపు వేడుకలో సూపర్ స్టార్ రజనీకాంత్‌ను సత్కరించనున్నారు. ఆయన కూడా నటుడిగా 50 ఏళ్లు పూర్తి చేసుకున్నారు.

# వీఆర్‌ఏల సమస్యలు వెంటనే పరిష్కరించి, పే స్కేలు అమలు చెయ్యాలి...

**-యూనియన్ కార్యదర్శి వెంకటయ్య డిమాండ్...**

వెలిగండ్ల,
వీఆర్ఏలకు పేస్కేలు అమలు చేయాలని అర్హులకు విఆర్ఓగా ప్రమోషన్ ఇవ్వాలని, అలాగే నామినేలుగా పనిచేస్తున్న వారిని వీఆర్ఏలుగా నియమించాలని అక్రమ డ్యూటీలను రద్దు చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ధర్నాలో భాగంగా గురువారం వెలిగండ్ల మండల తాసిల్దార్ ఎం వాసుకి డిమాండ్స్ తో కూడిన వినతి పత్రం అందించడం జరిగినది. అనంతరం కార్యదర్శిమాట్లాడుతూ,రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం వచ్చాక జీతాలు పెరుగుతాయని, ప్రమోషన్లు అమలు చేస్తారని ,వీఆర్ఏలు ఆశించారని , కానీ గత 16 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం ఈఆర్ఏలసమస్యలు ఏ ఒక్కటి పరిష్కరించలేదని వారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి వీరబోయిన అంకయ్య, మండల కమిటీ సభ్యులుఈర్లపోలయ్య తదితరులు పాల్గొన్నారు.



# అగ్రిటెక్‌పై రైతుల్లో చైతన్యం తీసుకువద్దాం

అన్నదాతల సంక్షేమం కోసం, సాగు విధానంలో తీసుకురావాల్సిన మార్పులపై ముఖ్యమంత్రి ప్రకటించిన పంచ సూత్రాలపై రైతులకు అవగాహన కల్పించే అంశంపై టెలీకాన్ఫరెన్స్‌లో ఆయా శాఖలకు దిశానిర్దేశం చేశారు.
ఈ మేరకు రాష్ట్రంలో క్షేత్ర స్థాయిలో నిర్వహించాల్సిన కార్యక్రమాలకు సంబంధించిన షెడ్యూల్ ప్రకటించారు. ఈ కార్యక్రమానికి 'మీకోసం రైతన్నా' పేరుతో కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రైతు సేవా కేంద్రాల్లో పనిచేసే సిబ్బంది ఈ కార్యక్రమంలో కీలక భూమిక పోషించనున్నారు.
ఈ సందర్భంగా టెలీకాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ "గత 7 నెలలుగా రైతులను, వ్యవసాయాన్ని ముందుకు తీసుకువెళ్తున్నాం. ఇప్పటికే అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ కింద దాదాపు 46.50 లక్షల మందికి పైగా రైతులకు రెండు విడతలుగా రూ.14 వేలు జమ చేశాం. రెండు విడతల్లో కలిపి రూ.6,310 కోట్లు రైతులకు చెల్లించాం. బిందు సేద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. పొలం పిలుస్తోంది కార్యక్రమం కూడా చేపట్టాం. ఇలాంటి వాటితో పాటు వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేయడం ద్వారా అన్నదాతలకు మరింత మేలు చేకూర్చేలా పంచ సూత్రాలను ప్రకటించాం. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్ధతు అనే అంశాలతో పంచ సూత్రాల విధానాన్ని చేపట్టాం. ఈ పంచసూత్రాలను ప్రతి రైతుకే కాకుండా రైతు కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కల్పించాలి. రైతులతో పాటు పాడి రైతులు, పౌల్ట్రీ, గొర్రెల పెంపకం దారులు, ఆక్వా, ఉద్యాన, సెరీ కల్చర్ రైతులకూ అవగాహన కల్పించాలి. ఈ కార్యక్రమాన్ని రైతు సేవా కేంద్రాల్లోని సిబ్బంది ముందుండి చేపట్టాలి. దీంతో పాటు వర్క్‌షాప్‌లు కూడా నిర్వహించాలి. ప్రతి రైతు సేవా కేంద్రాల్లో యాక్షన్ ప్లాన్ చేయాలి" అని పేర్కొన్నారు.

**ప్రకృతి సేద్యం: అగ్రిటెక్ విధానాలతో కలిగే లాభాలు వివరించాలి**

రైతులకు వ్యవసాయం గిట్టుబాటు అయ్యేలా ఆధునిక పద్ధతుల ద్వారా పంటలకు మరింత విలువ జోడించేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఇంటింటికీ వెళ్లి వివరించాలని అన్నారు. శాస్త్రీయ వ్యవసాయంతోనే రైతుకు గిట్టుబాటు అవుతుందని, ప్రకృతి సేద్యాన్ని మరింతగా ప్రోత్సహిస్తున్నట్లు వెల్లడించారు. దీని వల్ల భూసార రక్షణతో పాటు ఆరోగ్యం కూడా బాగుంటుందని ముఖ్యమంత్రి అన్నారు. ఇప్పటికే ఆయా ఉత్పత్తులకు సర్టిఫికేషన్‌తో పాటు ట్రేసబిలిటీ చేస్తున్నామని, రైతు బజార్లలోనూ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను మరింత ప్రోత్సహించాలని అన్నారు. కడపలో ప్రకృతి సాగును కూడా పరిశీలించానని, ఆ సాగు రైతులు చాలా సంతృప్తిగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రైవేట్ ఎరువుల దుకాణాల కంటే గ్రోమోర్ కేంద్రాల్లోని ఎరువుల ధర తక్కువగా ఉందని అన్నారు.
"రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గాలి. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేస్తే ఉత్పత్తులకు మేలు కలుగుతుంది. రైతుల ఏ పంటలు సాగు చేశారు, వారికి ఎటువంటి సాయం కావాలనేది నేరుగా తెలుసుకోవాలి. సాగులో పురుగుమందుల వినియోగం వల్ల జరిగే నష్టాలను రైతులకు స్పష్టంగా అర్థమయ్యేలా వివరించాలి. దీంతో పాటు తక్కువ వినియోగం వల్ల కలిగే లాభాలను, సేంద్రీయ సేద్యం ద్వారా పండించిన ఉత్పత్తులకు విదేశాల్లో డిమాండ్ ఏ స్థాయిలో ఉందనేది వివరించాలి. పూర్తి వాటర్ మేనేజ్మెంట్ ద్వారా రిజర్వాయర్లను నింపగలిగాం. అలాగే సమర్థ నీటి నిర్వహణ, భూసార పరీక్షలు, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం ఇస్తున్న మద్దతు వంటి విషయాలను రైతులకు చెప్పాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో మంత్రి అచ్చెన్నాయుడు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఏడుపాయల్లో వైభవంగా ముగిసిన కార్తీక దీపోత్సవాలు

## -వేలాది ప్రమిదలను వెలిగించి-దీపారాధన సేవలో తరించిన భక్తులు

## -అమ్మవారి సన్నిధిలో శివుని అలంకారం చుట్టూ దీపాలంకరణ సేవ







అక్షరవిజేత, పాపన్నపేట

శ్రీ ఏడుపాయల వనదుర్గాభవానీ మాత అమ్మవారి పుణ్యక్షేత్రంలో అమావాస్య చివరిరోజు పవిత్ర కార్తీకపౌర్ణమి దీపోత్సవాలు వైభవోపేతంగా ముగిసింది. ఏడుపాయల వనదుర్గాదేవి అమ్మవారి ప్రధాన ఆలయ సన్నిధిలో శివుని అలంకారం చుట్టూ దీపాలంకరణ సేవ ఘనంగా జరిగింది.వనదుర్గాదేవి అమ్మవారికి ఈఓ ప్రత్యేక పూజలు నిర్వహించి,అఖండదీపోత్సవానికి జ్యోతిప్రజ్వలన చేశారు. వేలాదిభక్తులు పవిత్ర కార్తీక చివరి రోజు కావడంతో పెద్దఎత్తున యాత్రికులు ఏడుపాయలకు తరలిరావడంతో భక్తులతో జనసంద్రంగా మారింది. దుర్గమ్మ కు అర్చకులు పూజలు చేయగా, భక్తులు దర్శించుకున్నారు. విశేషముగా తరలివచ్చిన భక్తులు అమ్మవారికి ప్రత్యేకంగా అత్యంత భక్తిశ్రద్ధలతో దీపాలను వెలిగించారు.భక్తులు అమ్మవారిని దర్శించుకుని కార్తీక బోనాలు, కుంకుమార్చన, విశేశాలంకరణ పూజలు నిర్వహించారు. దుర్గాదేవి అమ్మవారిని కార్తీకపౌర్ణమి అమావాస్య సందర్భంగా ప్రత్యేకంగా ఆలయ అర్చకులు వివిధ రకాల పూలు, పండ్లు తో అత్యంత సుందరంగా అలంకరించారు. ఏడుపాయల ప్రాంగణం,పరిసరాలు భక్తులు వెలిగించిన దీపాలతో, విద్యుత్ కాంతులతో దగదగలాడింది. సుదూర ప్రాంతాల నుండి తరలివచ్చిన మహిళలు దుర్గానామస్మరణలతో అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రమిదలను వెలిగించారు.కొందరు భక్తులు అమ్మవారి సన్నిధిలోని మంజీరలో దీపాలను వదిలారు. భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకొని ఒడిబియ్యం, కొబ్బరికాయలు సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు.





# మున్నూరు కాపు సంఘ ప్రమాణ స్వీకారోత్సవం జయప్రదం చేయండి

## -జిల్లా అధ్యక్షుడు డి.సంజయ్



అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి : జిల్లా మున్నూరు కాపు సంఘ అధ్యక్షునిగా ఈనెల 23వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు ప్రమాణ స్వీకారం చేస్తున్నానని జిల్లా నూతన అధ్యక్షుడు ధర్మపురి సంజయ్ అన్నారు. గురువారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంజయ్ మాట్లాడుతూ ప్రమాణ స్వీకారోత్సవానికి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్, ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీమంత్రి, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ, నిజామాబాద్ జిల్లాకు చెందిన రాష్ట్రస్థాయి కార్పొరేషన్ చైర్మన్లు రానున్నారని, జిల్లా ఎంపీ అరవింద్, మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి లతో అన్ని పార్టీల ఎమ్మెల్యేలను, నాయకులను, వివిధ కుల సంఘాల ప్రతినిధులను ఆహ్వానిస్తున్నా మన్నారు. తన తండ్రి దివంగత మహా నాయకుడు ధర్మపురి శ్రీనివాస్ ఆశీస్సులతో ఆయన ఆశయాలను నెరవేర్చేందుకు పదవి బాధ్యతలు స్వీకరిస్తున్నానని పేర్కొన్నారు. మున్నూరు కాపు సంఘ అధ్యక్షునిగానే కాకుండా బీసీ నాయకుడిగా అన్ని కుల సంఘాలతో సత్సంబంధాలు నెరవేర్చుకుంటానన్నారు. రాహుల్ గాంధీ అడుగుజాడల్లో ముందుకు వెళ్తానంటూ స్పష్టం చేశారు. ఇక ప్రగతి నగర్ మున్నూరు కాపు సంఘంలో జరిగే ప్రమాణ స్వీకార మహోత్సవానికి భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలనీ కోరారు. ఈ విలేకరుల సమావేశంలో మున్నూరు కాపు సంఘ జిల్లా నాయకుడు ఆది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి బిల్లు కట్టలేక పోతున్నాం.

**ఎమ్మెల్యేను కోరిన ఆదిభట్ల ఇందిరమ్మ కాలనీవాసులు.**

**పేదకు ఉచితంగా త్రాగునీరు అందించాలని అధికారులకు చరవాణి ద్వారా సూచించిన ఎమ్మెల్యే.**




అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ కాలనీలో నెలనెల వస్తున్న నల్ల బిల్లులు కట్టలేంమణి స్థానిక ఎమ్మెల్యేను కాలనీవాసులు కలిశారు. గురువారం ఇందిరమ్మ కాలనీ అధ్యక్షులు లక్ష్మయ్య ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే రంగారెడ్డిని త్రాగునీటి బిల్లుల సమస్యలపై కలిశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు కాలనీలో 5, 6 అంతస్తుల బిల్డింగులు ఉన్న యజమానులకు 182/- రూపాయలు ప్రతినెల వాటర్ బిల్లు వస్తుందని, అదే ఒక్క రూము కట్టుకొని నిరుపేదలు నివసిస్తుంటే అలాంటి ఇండ్లకు ప్రతినెల 660/- రూపాయలు నల్ల బిల్లు రావడంతో నల్ల బిల్లు భారంగా ఉందని, వాటిని కట్టలేకపోతున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అదే గ్రామంలో ఎంతోమందికి ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తూ వాటర్ బిల్లు లేకుండానే ఫ్రీగా ఇస్తున్నారని అన్నారు. అలాంటి కాంగ్రెస్ ప్రభుత్వంలో మేము ఇందిరమ్మ ఇల్లు కట్టుకొని నివసిస్తున్న బీద కుటుంబాలకు అధిక బిల్లులు రావడం వసూలు చేయడం సరైన పద్ధతి కాదని ఇందిరమ్మ కాలనీ వాసులందరికీ ఉచితంగా వాటర్ సప్లై చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే ఇందిరమ్మ కాలనీలో నల్ల బిల్లులను సరిచేయాలని హెచ్ఎండబ్ల్యూ ఎస్.ఎస్.బి అధికారులను ఫోను ద్వారా ఆదేశించారు. కాలనీవాసులలో గరీబ్ వాళ్లందరికీ నల్లా బిల్లులు మాఫీ చేస్తూ ఉచితంగా నీటి సరఫరా చేయాలని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఐదారు అంతస్తుల బిల్డింగ్ యజమానులకు వేయవలసిన బిల్లులను నిరుపేద కుటుంబాలకు వేయడం సరికాదని హెచ్చరించారు. ఇకనైనా వాటర్ సరఫరా అధికారులు పరిశీలించి ఆదిభట్ల మున్సిపాలిటీలోని ఇందిరమ్మ కాలనీలో ప్రతి ఒక్కరికి నీటి సరఫరా అందిస్తూ ప్రజాసేవలో భాగస్వాములు కావాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆదిభట్ల మున్సిపాలిటీ ఇందిరమ్మ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండగగా అయ్యప్ప పడిపూజ

అక్షర విజేత:చిగురుమామిడి:

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని బొమ్మనపల్లిలో అయ్యప్ప స్వామి మహాపడి పూజను కన్నుల పండువగా నిర్వహించారు. తాటి పెల్లి స్వరూప శ్రీనివాస్ దంపతుల కుమారుడు సాయి ప్రశాంత్ కన్నె స్వామి బంధుమిత్రులతో కలిసి తమ స్వగృహంలో బుధవారం రాత్రి,శేషం నరసింహచార్యులు గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహాపడి పూజను అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి 18 మెట్లను పూల మాలలతో అలంకరించి గణపతి, కుమార స్వామి విగ్రహాలను ప్రతిష్ఠించి, ముందుగా గణపతి పూజతో ప్రాంభించి శ్రీ సుబ్రహ్మణ్య స్వామి, కలశం, అమ్మవారి పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామికి వివిధ రకాల పంచామృతాలతో, పూలు, పండ్లతో నైవేద్యం సమర్పించి 18 రకాల అభిషేకాలు గావించి, స్వామి వారికి ఆభరణాలను అలంకరించి పడిపూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. 18 మెట్లలో ఒక్కో మెట్టుకు ప్రత్యేక పూజలు ఆచరించారు. అయ్యప్ప నామస్మరణంతో ఈ ప్రాంతమంతా మారుమోగింది. నుస్తులాపూర్ మణికంఠ ఆర్కెస్ట్రా భజన మండలి వారు ఆలపించిన భక్తి గీతాలతో కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గురుస్వాములు కన్నస్వాములతో పేటతుళ్ళి ఆటలు ఆడించి తన్మయత్వాన్ని పొందడం జరిగింది. కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అయ్యప్ప భక్తులు, భక్తులకు అల్ప ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో సాయిరాం స్వామి, కత్తుల రమేష్ గురుస్వామి, బొల్లి బొల్లి శ్రీనివాస్ గురు స్వామి, రంజిత్ స్వామి, కొంకట రవీందర్ స్వామి, కనకవ్వ స్వామి, బాలయ్య స్వామి, శ్రీనివాస్ స్వామి, రాజు స్వామి, నాగరాజు స్వామి, అనిల్ స్వామి, బిక్షపతి స్వామి, వేణు స్వామి, నరేష్ స్వామి, చందు స్వామి, మహిపాల్ స్వామి, బబ్బి స్వామి, నితిన్ స్వామి, ప్రణయ్ స్వామి, అభి స్వామి, ఆవుల శ్రీకాంత్ స్వామి, నాగర్ల కావ్య చందన స్వామి, పేరం హరిహర స్వామి, కొండ సాయి స్వామి, కొండ వంశీ స్వామి, బర్మవత్ శ్రీను స్వామి, పల్లె మీద కుమారస్వామి, పెనుగంటి రాజు స్వామి, నాగండ్ల బిక్షపతి స్వామి, ఈరల బిక్షపతి, మెడవేని రాజస్వామి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# నిషేధిత రాయల్ ఎన్ ఫీల్డ్ సైలెన్సర్లను అమ్ముతున్న వ్యక్తి అరెస్టు

- నిషేధిత రాయల్ ఎన్ ఫీల్డ్ సైలెన్సర్లు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్ సాయి చైతన్య






అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి :
నిజామాబాద్ జిల్లాలో నిషేధిత రాయల్ ఎన్ ఫీల్డ్ సైలెన్సర్లను విక్రయిస్తున్న ఆటో మోబైల్ యజమాని అరెస్టు చేసి సైలెన్సర్లను స్వాధీనం చేసుకున్నట్టు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. గురువారం పోలీస్ కమాండ్ కంట్రోల్ రూంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సీపీ మాట్లాడుతూ నిజామాబాద్ నగరంలోని నాలుగవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల నిషేధిత రాయల్ ఎన్ఫీల్డ్ సైలెన్సర్లు అమ్ముతున్నారు.. వాటిని బిగిస్తున్నారు.. అనే నమ్మదగిన సమాచారం మేరకు నాలుగు చోట్ల సోదాలు నిర్వహించడం జరిగిందన్నారు. అందులో భాగంగా లోహియా ఆటోమొబైల్స్, విజయలక్ష్మి ఆటోమొబైల్ సర్వీస్ సెంటర్, శివ శంకర్ ఆటోమొబైల్స్, శ్రీ లక్ష్మీనరసింహ ఆటోమొబైల్స్ అండ్ కన్సల్టెంట్లలో సోదాలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా పోలీస్ శాఖ సిటీ యాక్ట్ నిషేధ ఆజ్ఞలను ఉల్లంఘించి ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా హానికర అధిక శబ్దాలు వచ్చే రాయల్ ఎన్ఫీల్డ్ సైలెన్సర్లను అమ్ముతున్న శ్రీ లక్ష్మీనరసింహ ఆటోమొబైల్ అండ్ కన్సల్టెంట్లలో మొత్తం 08 కొత్త సైలెన్సర్లు అందులో అవి 01) షాట్ పంజా-1 02) ఇండోర్ సైలెన్సర్-7 జప్తు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా సెకండ్ హ్యాండ్ సైలెన్సర్లు అమ్ముతున్నటువంటి విజయలక్ష్మి ఆటోమొబైల్స్ అండ్ సర్వీస్ సెంటర్ లలో మొత్తం 10 నిషేధిత రాయల్ ఎన్ఫీల్డ్ సైలెన్సర్లు అదేవిధంగా శివశంకర్ ఆటోమొబైల్స్ లో (11) సెకండ్ హ్యాండ్ నిషేధిత సైలెన్సర్లు జప్తు చేయడం జరిగిందని పేర్కొన్నారు.
నిషేధిత సైలెన్సర్లను అమ్మిన.. బిగించిన.. వినియోగించిన కేసుల నమోదు..నిషేధిత సైలెన్సర్లు అయినటువంటి నిషేదిత పంజాబ్ టైపు సైలెన్సర్లు, షార్ట్ పంజా, ఇండోర్ సైలెన్సర్లను అమ్మిన ఆటో మోబైల్ యజమానులకు, బిగించిన మెకానిక్ లకు, నడిపిన వాహనదారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య హెచ్చరించారు. నిషేధిత సైలెన్సర్లను పట్టుకున్న నిజామాబాద్ నాల్గవ టౌన్ ఎస్ హెచ్ఓ సతీష్, ఎస్ఐ శ్రీకాంత్ లను సిపీ అభినంధించారు. ఈ విలేఖరుల సమావేశంలో ఎసిపీ రాజా వేంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు

# ఎల్లంపల్లి సంఘటనను ముఖ్యమంత్రిని స్థితికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటాం.

బాధిత కుటుంబానికి ఐదు ఎకరాల భూమిని ఇస్తాం.-ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదేశాలతో కదిలిన ప్రభుత్వ యంత్రాంగం.

రాజశేఖర్ హంతకులకు జీవిత ఖైదు తప్పదు.- రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య,ఎస్సీ ఎస్టీ కమిషన్ అధికారుల బృందం.

రాజశేఖర్ కుటుంబానికి ప్రభుత్వం తరపున రూ.4.12 లక్షల చెక్కు అందజేత.

రాజశేఖర్ కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి,శంషాబాద్ అడిషనల్ డీసీపీ పూర్ణచందర్,ఆడియో సరిత,ఏసిపి లక్ష్మీనారాయణ.





అక్షర విజేత షాద్ నగర్.
ఎల్లంపల్లి సంఘటనను ముఖ్యమంత్రిని స్థితికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని,బాధిత కుటుంబానికి ఐదు ఎకరాల భూమిని ఇస్తామని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య...గురువారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం ఎల్లంపల్లి గ్రామాన్ని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో పాటు జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి శంషాబాద్ అడిషనల్ డీసీపీ పూర్ణచందర్ అదేవిధంగా షాద్ నగర్ ఆర్డిఓ సరిత, ఏసిపి లక్ష్మీనారాయణ, సిఐ విజయ్ కుమార్ తదితర బృందం సభ్యులు రాజశేఖర్ కుటుంబ సభ్యులను కలుసుకున్నారు. గ్రామానికి వచ్చిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య రాజశేఖర్ భార్య ఎర్రవాణి, తండ్రి మల్లేష్ చేతులకు రూ 4.12 లక్షల రూపాయల చెక్కును రాష్ట్ర ప్రభుత్వం తరపున బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఇంత ఘోరమైన సంఘటన జరగడం సభ్య సమాజం తల దించుకోవాలని ఆయన అన్నారు. ప్రేమించిన పాపానికి అతని అన్నను పాషవితంగా హత్య చేయడం ఇది ప్రపంచంలో ఎవరు కనివిని ఎరుగలేదని ఇంతటి అవమానకరమైన ఘటన మరొకటి లేదని చైర్మన్ బక్కి వెంకటయ్య మీడియాతో ఆవేదన వ్యక్తం చేశారు. అత్యంత ఘోరంగా హత్య చేసి దహనం చేయడం వల్ల ఈ సంఘటన తెలిసి ఎంతో హృదయ విదారకంగా తన గుండెలు బరువెక్కాయని అన్నారు. సమాజంలో మానవతావాదులు మేధావులు విజ్ఞులు ప్రజాసంఘాలు మీడియా ప్రతినిధులు ప్రతి ఒక్కరు ఈ ఘటనలను ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామానికి వచ్చి రాజశేఖర్ కుటుంబ పరిస్థితిని చూస్తే తనకు ఎంతో బాధ కలుగుతుందని ఇంత దౌర్భాగ్య పరిస్థితిలో ఈ కుటుంబం ఉండడం చూస్తే దళితులు ఎంత దిగజారిన బతుకులు బతుకుతున్నారు తనకు అర్థమవుతుందని అన్నారు. రాజశేఖర్ కుటుంబానికి న్యాయం జరిగే విధంగా హైదరాబాద్ లో అవసరమైతే 50 లక్షల విలువైన డబుల్ బెడ్ రూమ్ ఇల్లును అందజేస్తామని, అదేవిధంగా ఐదు ఎకరాల భూమిని అందజేస్తామని, ఆర్థికంగా ఉద్యోగపరంగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. తెలంగాణలో పరువు హత్యలు అలాంటి సంఘటనలు కొన్ని జరుగుతున్నాయని ఇది బాధాకరమని స్వతంత్రం వచ్చి 79 ఏళ్లు గడుస్తున్న ఇంకా ఇలాంటి జాడ్యం కనిపించడం బాధాకరమన్నారు.ఎల్లంపల్లి గ్రామ దళితుడు ఎర్ర రాజశేఖర్ ను అత్యంత ఘోరంగా హత్య చేసిన హంతకులకు భవిష్యత్తులో జీవిత ఖైదు ఎట్టి పరిస్థితుల్లో తప్పదని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య హెచ్చరించారు.

.అధికారులరా భద్రత కల్పించండి.

గ్రామంలో ఇంత పేదరికం అనుభవిస్తున్న రాజశేఖర్ కుటుంబానికి అధికారులు అండగా నిలబడాలని జిల్లా కలెక్టర్ అదేవిధంగా పోలీస్ శాఖలను ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు.హైదరాబాద్ రాజధానికి ఇంత చెరువులో ఉన్న ఈ గ్రామాల్లో పరిస్థితి చూస్తుంటే ఆవేదన కలుగుతుందని ఇలాంటివారికి ప్రభుత్వ సహాయ సహకారాలు పూర్తిస్థాయిలో అందుతాయని చైర్మన్ హామీ ఇచ్చారు. ఎట్టి పరిస్థితుల్లో ఈ గ్రామంలో వారికి నిందితుల నుండి పూర్తి భద్రత కల్పించాలని సూచించారు.రాజశేఖర్ ను హత్య చేసిన నిందితులను ప్రభుత్వం వదిలిపెట్టబోదని ముఖ్య మంత్రితో మాట్లాడి వారికి యవజీవ కరాగర శిక్ష పడేవిధంగా పూర్తిస్థాయిలో ఎస్సీ ఎస్టీ కమిషన్ చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రభుత్వం తరపున ప్రత్యేకంగా స్పందించినందుకు కమిషన్ చైర్మన్ వెంకటయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే శంకర్ గురువారం గ్రామాన్ని సందర్శించి అధికార యంత్రంగానికి తగు ఆదేశాలు జారీ చేయడంతో పాటు ఎస్ఎస్సి కమిషన్ సభ్యులు గ్రామానికి రావడం పట్ల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ విభాగం నాయకులు జాంగారి రవి ఎమ్మెల్యేకు నియోజకవర్గ దళితుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు జిల్లా శంకర్, రాంబాబు నాయక్,అడిషనల్ కలెక్టర్ చంద్ర రెడ్డి,అడిషనల్ డీసీపీ పూర్ణ చందర్, ఎస్సీ డిడి రామ రావు,ఏసీపీ లక్ష్మి నారాయణ,ఆర్డీవో సరిత,ఎంఆర్వో నాగయ్య, ఎస్సి డిడి రామరావు,మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యుడు రాంబల్ నాయక్, సీఐ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ సీనియర్ నేత బాధే పల్లి సిద్దార్థ, కాంగ్రెస్ పార్టీ ఎస్సి తాలూక యువ నేత జాంగారి రవి, ఎస్సి సెల్ సీనియర్ నేత ఎరోళ్ళ జగన్, టౌన్ ఎస్సి సెల్ అధ్యక్షుడు సింగపాగ అనిల్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జాంగారి జంగయ్య, ఎల్లంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భవాని మల్లేష్, గ్రామ ఎస్సి సెల్ అధ్యక్షుడు వేణు గోపాల్, రవి,పాల్గొన్నారు..

# నూతన ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌కు అభినందనలు తెలిపిన చిలక మధుసూదన్ రెడ్డి.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలుపొందిన నవీన్ యాదవ్ ని హైదరాబాద్ లోని అతని కార్యాలయంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ... ఉప ఎన్నికలలో పార్టీ ఆదేశాల మేరకు నా గెలుపు కోసం కృషి చేసినందుకు ప్రత్యేకతగా చిలుక మధుసూదన్ రెడ్డి ని అతని బృందాన్ని అభినందిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు అంజయ్య, గణేష్ నాయక్, రఘుపతి రెడ్డి, వెంకటేశ్వర్లు గుప్తా, నవరాజ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.





# కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని తనిఖీ చేసిన ఎంపీ ఓ గంధం శ్రీలక్ష్మి



అక్షర విజేత ఎర్రుపాలెం:
మండల కేంద్రమైన స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఎంపీ ఓ గంధం శ్రీలక్ష్మి గురువారం తనిఖీ చేశారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా కూరగాయలు తాజాగా ఉంటున్నాయా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.సరుకుల నాణ్యతలలో రాజీ పడకుండా ఉండాలని సరుకు బట్వాడా చేసే జానకి కృష్ణవేణికి సూచించారు. అనంతరం వంటగదిని,పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఎస్ఓ సరివితకు తెలిపారు.సరుకు కొలతలను ఎప్పటికప్పుడు రికార్డులో నమోదు చేసుకోవాలని మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులను తో కలిసి సహబంతి భోజనం చేశారు. కేజీబీవిలో ఉన్న సమస్యలను జిల్లా కలెక్టర్కు దృష్టికి తీసుకెళ్తానని వాటినిపరిష్కరించే విధంగా కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో స్థానిక సెక్రటరీ యల్లేశ్వరరావు, సిబ్బంది, పాల్గొన్నారు

# నిరుపేదల సొంతింటి కల ఇందిరమ్మ ఇళ్లతో సహకారం

- ప్రజా సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం
- రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందంజ
- ఏఎంసీ చైర్మన్ విరూపాక శ్రీనివాస్ రెడ్డి



అక్షర విజేత గజ్వేల్ :
నిరుపేదల సొంతింటి కల ఇందిరమ్మ ఇళ్లతోనే సహకారం అవుతుందని కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం నాడు సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండలం మేదినీపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు పూర్తి అయిన ఇండ్లను ఎంపీడీవో రాంప్రసాద్, కాంగ్రెస్ నాయకులతో కలిసి కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమ పాలన కొనసాగుతుందని, నిరుపేదల సొంతింటి కల ఇందిరమ్మ ఇళ్లతో సహకారం అవుతుందని తెలిపారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు దశలవారీగా పూర్తి చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల మెప్పు పొందుతుందని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలకు చేసిన మేలు ఏమీ లేదని కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు అండగా ఉంటుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అన్ని రంగాల్లో ముందు ఉందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయమని భీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రుషి,వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే భూపతిరెడ్డిని కలిసిన ఐఎంఏ నూతన కార్యవర్గం

అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్ రూరల్ క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డిని ఐఎంఏ నూతన కార్యవర్గం గురువారం మర్యాద పూర్వకంగా కలిసి, సన్మానించారు. ఈ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ వైద్య వృత్తి ఎంతో ఉన్నతమైనదాని, రోగులను కాపాడే సందర్భంలో డాక్టర్లు ఎంతో కృషి చేస్తారన్నారు. దేవుడు తర్వాత డాక్టర్లను దేవుడుగా కొలుస్తారని, అంత పవిత్రమైన వైద్యవృత్తి అని ఎమ్మెల్యే అన్నారు. సన్మాన కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ విశాల్, డాక్టర్ రాజేంద్రప్రసాద్,డాక్టర్ రవీందర్ రెడ్డి డాక్టర్ జీవన్ రావు, డాక్టర్ రమేశ్వర్, తదితరులు ఉన్నారు.





# బజార్ హత్నూర్‌లో ఆదివాసి ధర్మ యుద్ధం పోస్టర్ ఆవిష్కరణ

అక్షర విజేత, బోథ్ ప్రతినిధి

ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలకేంద్రంలోని స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ముందు ఆదివాసి ధర్మ యుద్ధం పోస్టర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నవంబర్ 23న ఉట్నూరులో నిర్వహించనున్న భారీ సభను విజయవంతం చేయాలని నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉయిక సుదర్శన్, తుడుం దెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నైతం రమేష్, మండల అధ్యక్షుడు దయానంద్, మాజీ ఎంపీటీసీ సిడం చందు, తొడసం ఇస్తారీ జిల్లా సహాయ కార్యదర్శి , సిడం గంగాధర్, తదితర ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు. అలాగే సర్మేడీలు, స్థానిక ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో హాజరయ్యారు. ఉట్నూరు సభలో ఆదివాసీల హక్కులు, సంప్రదాయాల పరిరక్షణపై ముఖ్య నిర్ణయాలు తీసుకోనున్నట్లు నాయకులు వెల్లడించారు. చట్టబద్ధతలేని లంబడలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.




# మత్స్యకార కుటుంబాలు ఆర్థికంగా బలపడటం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లక్ష్యం"

## - రేవూరి ప్రకాష్ రెడ్డి



అక్షర విజేత పరకాల ప్రతినిధి

గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలోని పెద్ద చెరువులో వంద శాతం సబ్సిడీపై ఉచిత చేప పిల్లలను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్ద ఎత్తున చేప పిల్లలను సరఫరా చేస్తూ వంద శాతం రాయితీపై ఇస్తున్నామన్నారు. మత్స్యకార జీవన విధానంలో పెను మార్పులు తీసుకు వస్తున్నామని, ప్రత్యక్షంగా మత్స్యకారుల కుటుంబాలను ఆర్థికపరంగా బలోపేతం చేయడమే తమ లక్ష్యమని, పరోక్షంగా మన రాష్ట్రంలో చేపల ఉత్పత్తి పెరుగుతుందన్నారు. ఆత్మకూరు పెద్ద చెరువులో 7 లక్షల 35వేల పిల్లలను విడుదల చేశారు. పరకాల నియోజకవర్గం లో 227 చెరువులకు గాను మొత్తం 51.98 లక్షల చేప పిల్లలను విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ప్రభుత్వం మహిళా సంఘాలకు 60 శాతం సబ్సిడీతో మొబైల్ ఫిష్ అవుట్లేట్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందించే చేయూతను మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రాష్ట్రంలో మత్స్యశాఖ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎఫ్ ఓ శ్రీపతి, తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య కారులు మత్స్య కార్మిక సంగము 4వ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయండి

అక్షర విజేత,చొప్పదండి:



ఈ నెల 25,26,27 తేదీలలో జరిగే రాష్ట్ర మహా సభల పోస్టరు ను ఈ రోజున చొప్పదండి ముదిరాజ్ సంఘ భవనంలోనవంబర్ 25,26,26తేదీలలో జరిగే రాష్ట్ర మహా సభలపోస్టర్ ను ఆవిష్కరణ చేయడం జరిగింది ఇందులో మత్స్య పారిశ్రామిక సహకార సంగం అధ్యక్షులు పిట్టల వెంకటేష్, ముదిరాజ్ సంగం అధ్యక్షులు గణవేణి లచ్చయ్య, పిట్టల సంపత్, బినవేణి మల్లేశం, ధారవేణి మల్లేశం, పిట్టల అంజయ్య,గణవేణి రాము, పిట్టల నర్సయ్య, పిట్టల కనుకయ్య, యమ తిరుపతి, పిట్టల లింగయ్య, బినవేణి కనుకయ్య, పిట్టల శంకరయ్య, చీకట్ల రాజేశం, చీకట్ల కనుకయ్య, మంద అంజయ్య, చిల్ల ఐలయ్య, మంద నర్సయ్యలు పాల్గొన్నారు

# ఏడుపాయుల వనదుర్గాదేవిని దర్శించుకున్న ఏఐసీసీ కో– ఆర్డినేటర్ డాక్టర్ రవి శేఖర్ రెడ్డి

అక్షరవిజేత,పాపన్నపేట



కార్తీకమాసం మార్గశిర చివరి అమావాస్యను పురస్కరించుకుని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ జాతీయ కో ఆర్డినేటర్ డాక్టర్ పి.వి.రవి శేఖర్ రెడ్డి ఏడుపాయల వనదుర్గాదేవి అమ్మవారిని గర్భాలయంలో దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈఓ చంద్రశేఖర్ ఆయనకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. రవి శేఖర్ రెడ్డి అమ్మవారికి కుంకుమార్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి అమ్మవారి అనుగ్రహాన్ని ఆశీస్సులను అందజేశారు. ఈ కార్యక్రమములో పాపన్నపేట మాజీ ఎంపీపీ అధ్యక్షురాలు పి చందన-ప్రశాంత్ రెడ్డి, నాగరాజు, భరత్ కుమార్, బోరింగ్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# బియంబి మల్టీ లెవల్ మార్కెటింగ్ పేరిట మోసం చేసిన నిందితుల అరెస్ట్

**-మోసపూరిత ప్రకటనలకు ప్రజలు ఆకర్షితులు కాకూడదు**

**-పోలీస్ కమిషనర్ సాయి చైతన్య**



అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి :మల్టీ లెవెల్ మార్కెటింగ్ చైన్ సిస్టం ఐన బియంబి కంపెనీ పేరుతో 22 మందిని మోసం చేసిన నిందితులను అరెస్టు చేసినట్లు నిజామాబాద్ పోలిస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. గురువారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సీపీ మాట్లాడుతూ.. తోకల బక్కన్న అనే వ్యక్తి స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఇచ్చిన దరఖాస్తు ప్రకారం.. అక్టోబర్ 13న నగరంలోని కోటగల్లీలోని కెనరా బ్యాంకు పక్కకు ఉన్నటువంటి బిఎంబి కంపెనీ చూసి అక్కడికి వెళ్ళగా నిందితుడైన చంద్రశేఖర ప్రసాద్ పిలువగా అతనిని కలిసి అతని ద్వారా మల్టీ లెవెల్ మార్కెటింగ్ చైన్ సిస్టం అయినటువంటి బియంబి కంపెనీ గురించి తెలుసుకొవడం జరిగింది. అది ఇంగ్లాండు దేశంకు చెందినదని దాంట్లో పెట్టుబడి పెట్టి కంపెనీ యాడ్స్ కి రేటింగ్ ఇవ్వడం వల్ల తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు పొందవచ్చని అలాగే వివిధ రకాలైన గృహ ఉపకరణాలు, సెల్ ఫోన్లు కూడా పొందవచ్చునని నమ్మించాడు. మోసపూరిత మాటల ద్వారా నమ్మించగా నిందితుడైన చంద్రశేఖర ప్రసాద్ యొక్క మాటలు నమ్మి నిందితుడు పంపిన లింకు ద్వారా తన ఫోన్లో బియంబి కంపెనీకి సంబంధించిన ఆప్ ను ఇన్స్టాల్ చేసుకుని అందులో జాయిన్ అయ్యాడు. సుమారు రూ 84,398 రూపాయలను వేరువేరు లెవెల్స్ లలో విడుదల వారీగా నిందితుడు ఫోన్లో పంపినటువంటి లింకుల ద్వారా కంపెనీ యాప్ నందు ఫోన్పే ద్వారా నిందితుడు పంపినటువంటి లింకులలో పెట్టుబడి పెట్టాడు. అధిక రాబడి, కమీషన్ కు ఆశపడి మాయ మాటలకు ఆకర్షితుడై తన రక్తసంబంధీకుల తరఫున ,తనకు తెలిసిన వారి తరఫున కూడా కొంత మొత్తంలో నగదును కంపెనీ ఆప్ యందు పెట్టుబడి పెట్టించాడు. అతని కంపెనీ వాలెట్ అకౌంట్ యందు జమ అయినటువంటి ఫేక్ ఎమౌంటును విత్ డ్రా చేయడానికి ప్రయత్నించగా అమౌంట్ విత్ డ్రా కాలేదని తాను మోసపోయానని తెలుసుకొని?పోలీస్ స్టేషన్ నందు దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేయలేదని అన్నారు. నిందితుడు ఈ విధంగా సుమారు 22 మందిని మోసం చేసినట్లు తెలిసింది. ఇట్టి బిఎంబి కంపెనీ పెట్టుబడులు పెట్టి సుమారు 750 మంది వరకు మోసపోయినట్లుగా తెలిసినది. బాధితులు ఇట్టి బిఎంబి కంపెనీ యందు పెట్టుబడి పెట్టినటువంటి డబ్బుల విలువ సుమారు కోటి నుండి కోటిన్నర వరకు కలదు. ప్రస్తుతం ఇట్టి బియంబీ కంపెనీకి చెందినటువంటి యాప్ పనిచేయటం లేదు. కంపెనీ పంపిన లింకులన్నీ కూడా చైనా బేస్డ్ లింకులని ఆ లింకుల ద్వారా పంపినటువంటి కోటి నుండి కోటినర రూపాయలు చైనా బేస్డ్ లింకులకు డైవర్ట్ అయినట్లు సమాచారం కలదు తెలిపారు. కావున ఈ సందర్భంగా ప్రజలందరికీ తెలియజేయునది ఏమనగా ఎవ్వరు కూడా ఇలాంటి మోసపూరితమైనటువంటి మల్టీ లెవెలింగ్ మార్కెటింగ్ చైన్ సిస్టం యందు తక్కువ సమయంలో ఎక్కువ మొత్తంలో లాభాలను పొందాలని ఉద్దేశంతో పెట్టుబడులు పెట్టకూడదు మోసపోకూడదన్నారు. ఇలాంటివి ఎరవేసి మభ్యపెట్టి మోసపూరిత మాటలు చెప్పి ఆకర్షణ చేసేటువంటి వ్యక్తుల గురించి తమ ఏరియాలో ఉన్నటువంటి పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలన్నారు.

# కేంద్ర ప్రభుత్వం రైతుల పంటలు కొనుగోలు కోసం తెచ్చిన నిబంధనలు సడలింపును ఇవ్వాలి.

**-లేదంటే పంజాబ్, హర్యాన తరహా రైతు ఉద్యమాలు తప్పవు. -భూపెల్లి.శ్రీధర్ జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదిలాబాద్.**

అక్షర విజేత, ఆదిలాబాద్ జిల్లా బ్యూరో:

ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండల కాంగ్రెస్ కమిటీ నూతన కార్యాలయం లో ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా రైతులు ఎదురుకుంటున్న , సమస్యలపై మాట్లాడడం జరిగింది.

జిల్లా రైతులకు అకాల వర్షం వల్ల,తీవ్రమైన పంట నష్టం జరిగితే మరోవైపు పంటల కొనుగోలు కోసం కేంద్రం ప్రభుత్వ ఆధీనంలో పనిచేస్తున్నటువంటి సిసిఐ, ఎఫ్సిఐ లాంటి సంస్థలు, రైతుల పంటలను అమ్మకాలు చేయాలంటే ఈ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ చేయాలని నిబంధన, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రైతాంగానికి అనేకమైన సాంకేతిక సమస్యలతో వారు స్లాట్ బుకింగ్ చేసుకోలేక పోతున్నారు. ఇది ఒక అనాలోచితమైన నిర్ణయం, ఇలాంటి నిర్ణయాల వల్ల జిల్లా రైతాంగం నడ్డి విరిచినట్టయింది గతంలో పంటలు కొనుగోలు చేసేందుకు, ఎటువంటి నిబంధనలు లేవని,



ఇవి పెద్ద, పెద్ద వ్యాపారులకు ఉండని నిబంధనలు,అన్నం పెట్టే రైతులకు ఎందుకు, అని సీసీఐ, ఎఫ్ సీఐ,లు ఈ-కాపాస్ స్లాట్ బుకింగ్ నిబంధనలు తొలగించి పంటలు కొనుగోలు చేయాలని,లేదంటే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి బీజేపీ ఎమ్మెల్యేలను నియోజకవర్గంలో తిరగకుండా అడుగడుగునా అడ్డుకుంటాం అని జిల్లా వ్యాప్తంగా రైతు ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం. ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటి తరపున బీజేపీ ఎమ్మెల్యేలను, జిల్లా కాంగ్రెస్ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్ హెచ్చరించారు.



ఈ కార్యక్రమంలో గుడిహత్నూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మల్యాలకరుణాకర్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పవర్ రాజు, మండల కాంగ్రెస్ కమిటీ కోశాధికారి గేడం రామారావ్ పటేల్, ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు దుబ్బాక నరేష్, మండల కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి కాక్డే రాజు,కాత్లే పరుశురాం,రమేష్,సాహెబ్ రావ్ కామ్డే,కినక శంకర్,తదితరులు పాల్గొన్నారు

# కాపేడు సమస్త ఆధ్వర్యంలో 400 వరద బాధిత కుటుంబాలకు నిత్యవసర సరుకుల పంపిణీ

అక్షర విజేత. వెంకటాపురం. నూగురు:

ములుగు జిల్లా వెంకటాపురం మండలం కాపేడు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో డాన్ బోస్కో సమస్త వారి యొక్క సహకారంతో వెంకటాపురం మరియు వాజేడు మండలాల్లోని వరద ముంపుకు గురైన 400 బాధిత కుటుంబాలకు కాపేడు సంస్థ వారు నిత్యవసర సరుకులు దుప్పట్లు చాప కండవా తదితర వస్తువులు వారి యొక్క ఆఫీసు ఆవరణంలో పంచిపెట్టారు. ఈ యొక్క సేవా కార్యక్రమానికి భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ యొక్క సేవా కార్యక్రమానికి పోలీస్ శాఖ నుంచి సిఐ ముత్యం రమేష్ ఎస్సై తిరుపతి రావు వారి యొక్క బృందంతో హాజరయ్యారు. పిసిసి చైర్మన్ మోహన్ రావు చిడం శివ మండల అధ్యక్షుడు హుస్సేను తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు రాంబాబు చిడం రవి తదితరులు ముఖ్య అతిథులు పాల్గొన్నారు. ములుగు జిల్లా ఎఫ్డిఓ , ఎఫ్ ఎస్ ఓ ఫారెస్ట్ డిపార్ట్మెంట్, పాత్రికేయులు తదితర గౌరవనీయులు, పార్టీ నాయకులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు. భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ యొక్క సేవా కార్యక్రమాలు కాపేడు సంస్థ ఆధ్వర్యంలో ఈ యొక్క మారుమూల గ్రామాల్లో చాలా జరుగుతున్నాయని అభినందించారు. అదేవిధంగా ఈ యొక్క కాపేడు సంస్థ వారు ఈ యొక్క గిరిజనుల యొక్క పిల్లల చదువుల కోసము మరియు వారి యొక్క చదువు మధ్యలో ఆగిపోకుండా ముందుకు కొనసాగించటానికి కూడా పాటుపడి వారి యొక్క అభివృద్ధికి ఇంకా మెరుగుగా కృషి చేయగలరని విన్నవించారు. వెంకటాపురం ఎస్సై తిరుపతి రావు మాట్లాడుతూ ఈ యొక్క కాపేడు సంస్థ యొక్క సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలలో చాలా అభివృద్ధి జరుగుతుందని మారుమూల ప్రాంతాలలో వారి యొక్క సేవ అభినందనీయమని కొనియాడారు. కాపేడు సంస్థ డైరెక్టర్ లూర్దు రాజు మాట్లాడుతూ గిరిజనలు వారి యొక్క భవిష్యత్తు కోసం వారి యొక్క పిల్లలను బాగా చదివించి ఒక అడుగు ముందుకు వేయాలని మరియు వారి యొక్క సాంప్రదాయాలు ఆచారాలు పండుగలు మరిచిపోకుండా వాటిని క్రమబద్ధంగా జరుపుకుంటూ వారి యొక్క ఉనికిని చాటుకోవాలని తెలియచెప్పారు. ఈ యొక్క సేవా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు కూడా కాపేడు సంస్థ మరియు డాన్ బోస్కో సమస్త వారిని వారి యొక్క సేవ అభినందనీయమని కొనియాడారు. బియ్యం 10 కేజీలు కందిపప్పు కేజీ మైసూర్ పప్పు కేజీ సెనగలు కేజీ గోధుమపిండి రెండు కేజీలు కేజీ టీ పౌడర్ ఒక ప్యాకెట్ పసుపు ఒక ప్యాకెట్



కారం ఒక ప్యాకెట్ మసాలాలు మూడు వెరైటీలు చింతపండు ఒంటి సబ్బులు నాలుగు రిన్ సబ్బులు నాలుగు బ్లీచింగ్ పౌడర్ ఒక చాప ఒక బెడ్ షీట్ రగ్గులు దుప్పట్లు, కండువలు బరకం ఒక ఆయిల్ ప్యాకెట్ మొదలగు వస్తువులు 400 వరద బాధిత కుటుంబాలకు డాన్ బోస్కో సంస్థ వారు కాపాడు సంస్థ వారి యొక్కఆధ్వర్యంలో సహాయం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో కాపేడు సంస్థ యొక్క డైరెక్టర్ కోఆర్డినేటర్లు ఆనిమేటర్లు వారి యొక్క సహాయ సహకారాలు సేవా భావం అభినందనీయమని ప్రజలంతా కొనియాడారు.



# కార్మికుల, అంగన్వాడీ టీచర్ల సమస్యలు తక్షణమే నెరవేర్చాలి.

## -ఏ ఐ టీ యూ సి మండల మహాసభ లో పలువురి డిమాండ్.

అక్షర విజేత, ఆదిలాబాద్ జిల్లా బ్యూరో:
ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని పులాజీ ధ్యాన మందిరం ఆవరణంలో ఏఐటీయూసీ బజార్ హత్నూర్ మండల మహాసభ పగలు 2గంటలకుజరిగింది. ఈ సమావేశం లో కార్మికులకు సంబందించిన పలు సమస్యలు చర్చించి తీర్మానం చేశారు.ప్రదానంగాముఖ్య అతిథులుగా వచ్చినఏ ఐ టీ యూ సి జిల్లా నాయకులు, రాష్ట్ర కార్యదర్శి విలాస్ మాట్లాడుతూ ,కార్మికులకు నెలకు రూపాయలు 5 వేల పింఛన్ ఇవ్వాలి. ఇళ్ళు లేనివారికి, ఇల్లు, ఇంటి స్థలాలు ఇప్పించాలన్నారు. 57 సంవత్సరాలపైబడిన కార్మికుల
లేబర్ కార్డులను పొడిగిస్తూ, కొనసాగించాలని తెలిపారు.అంగన్వాడీ టీచర్లకువేతనం నెలకు రూపాయలు 18000/-లకు పెంచాలని, సమ్మె కాలం నాటి బకాయి ఇవ్వాలని డిమాండ్ చేశారు.మధ్యాహ్నభోజన కార్మికుల 8 నెల్ల జీతాలు వెంటనే చెలించి, బిల్లులు పెండింగ్వి చెల్లించాలని, వారికీ ప్రమాద బీమా, ఈ ఎస్ ఐ,పి ఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరారు.అనంతరం వచ్చే జనవరి 31వతేదీన ఏ ఐ టీ యూ సి ఆదిలాబాద్ జిల్లా మహాసభను, అట్లే డిసెంబర్ 26న సిపిఐ చలో
ఖమ్మం సభకు కార్మికులుహాజరై విజయ వంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఏ ఐ టీ యూ సి జిల్లా నాయకులు, మండల
నాయకులు, పలువురు కార్మికులు, అంగన్వాడీ టీచర్లు, మధ్యాహ్నభోజన కార్మికులు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.ఏఐటీయూసీ బజార్ హత్నూర్ మండల కమిటీని ఏకగ్రీవంగాఎన్నుకున్నారు.ఏఐటీయూసి బజార్



హత్నూర్మండల శాఖ గౌరవ అధ్యక్షులుగా ఆవుల చంద్రకళ,అధ్యక్షులు గా పవార్ రఘునాథ్, సహా అధ్యక్షులు గా ఆవుల రవి,ఉపాధ్యక్షులు గా సుశీల,రుక్మిణి, కవిత, పి. పుష్ప లు, మండల కార్యదర్శి గా కీర్తి వెంకటరమణ,సహా కార్య దర్శులుగా పి సోమేశ్, దుర్గ, పిల్లి రాజు,సంగీత ను ఎన్నుకున్నారు. కోశాధికారిగా
హేమలత ఎన్నికైనట్లు తెలిపారు




# మానవ అక్రమ రవాణా పై విద్యార్థులకు అవగాహనా సదస్సు.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
రాచకొండ పోలీస్ కమీషనర్ ఆదేశానుసారం, రాచకొండ యస్.ఓ.టి. ఎల్.బి.నగర్ ఇంచార్జ్ అడిషనల్ డి.సి.పి యం.డి.షాకీర్ హుసేన్ సూచనల మేరకు రాచకొండ ఏ.హెచ్.టి.యు ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే తెలంగాణ బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మానవ అక్రమ రవాణా పై అవగాహనా సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో విద్యార్థులకు
గుడ్ అండ్ బ్యాడ్ టచ్, బాల కార్మికులు, నిర్బంధ కార్మికులు, బాలలపై లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు, బలవంతపు వ్యభిచారం, బాలలను అమ్మడం, బాలలచే బిక్షాటన, బాలికలను వేధించడం, సైబర్ క్రైమ్స్, ప్రయాణంలో టి.సేఫ్ అప్లికేషన్ ఉపయోగించడం, రోడ్డు భద్రత, మత్తు పదార్థాల వాడకం, కొత్త చట్టాలు అయిన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష, భారతీయ సాక్ష్యా అధినియమ్ లపైన అవగాహన కల్పించారు. సైబర్ బెదిరింపులు, సైబర్ మోసాలకు గురి అయితే డయల్ 1930, ఉమెన్ హెల్ప్ లైన్, చైల్డ్ హెల్ప్ లైన్, ఇతర విభిన్నమైన సేవల కోసం డయల్ నంబర్ 112 గురించి వివరించారు. ఈ నంబర్ 112 తో అన్ని అత్యవసర సేవలకు వేగంగా, సమర్థవంతంగా స్పందించడం జరుగుతుంది అన్నారు. ఈ సదస్సులో ఏ.హెచ్.టి.యు. ఎండీ.కలీంజీ, రంగారెడ్డి మహిళా ఏ.యస్.ఐ. మీనా కుమారి, జి.రజిత, ప్రిన్సిపాల్ శ్రీలత, ఆశ్రిత ఎన్జీవో మాధవి తదితరులు పాల్గొనడం జరిగినది.

# అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి.

## -రాష్ట్ర ఎస్సి, ఎస్టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య.





అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
రంగారెడ్డి జిల్లాలో అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించాలనిరాష్ట్ర ఎస్.సి., ఎస్.టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లా యంత్రాంగానికి సూచించారు. గురువారం జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి డిసిపిలు సత్యనారాయణ, పూర్ణ చంద్రరావు, ఉదయ్ రెడ్డి, ఆధ్వర్యంలో రాష్ట్ర ఎస్.సి., ఎస్.టి కమిషన్ చైర్మన్ బక్కి
వెంకటయ్య జిల్లా ఆధ్వర్యంలో పోలీసు, రెవెన్యూ అధికారులు, ఎస్.సి.,ఎస్.టి అభివృద్ధి, సంక్షేమ శాఖల అధికారులు, కుల సంఘాల నాయకులతో భూమి, అట్రాసిటీ కేసులలో పురోగతి, ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్ లో ఉన్న ఎస్.సి., ఎస్.టి అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు. అన్ని రకాల పెండింగ్ కేసులను వెంటనే పరిష్కరించాలన్నారు. ఎస్సీ, ఎస్టీలు, ఇతర అణగారిన వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేసే గ్రామాభివృద్ధి కమిటీలను ఎంతమాత్రం ఉపేక్షించబోమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కమిషన్ చైర్మన్ వెంకటయ్య అదనపు కలెక్టర్, డి.సీ.పీలకు సూచించారు. పోలీస్ స్టేషన్ లలో ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం పక్కాగా అమలు జరిగేలా చూడాలని, ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరిగేలా రెవెన్యూ, పోలీసు అధికారులు, సిబ్బంది పని చేయాలని సూచించారు. అధికారులు ఎస్.సి., ఎస్.టి గురుకుల పాఠశాలలను వసతి గృహాలను తరచు తనిఖీలు చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం మెరుగైన విద్యను అందించేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.
ఎస్సి, ఎస్టిలను వేధింపులకు గురిచేసే అధికారులపై కఠిన చర్యలు కమిషన్ తరపున తీసుకున్నట్టు తెలిపారు. ఎక్కడైనా ఎస్సీ, ఎస్టీలకు సమస్యలు ఎదురైతే అక్కడికి కమిషన్ వెళ్లి వారి సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎస్సి, ఎస్టిలకు సంబంధించిన అన్ని రకాల కేసులను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ప్రతి నెల రోజులకు ఒకసారి ఎస్సి, ఎస్టి సమస్యలపై అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించేలా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్, ఎస్పీలకు, ఎస్సీ కమిషన్ చైర్మన్ సూచించారు. జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి మాట్లాడుతూ భూమి సమస్యలపై ఆర్డీవోలతో ఎంక్వయిరీ చేయించి ఎస్సి, ఎస్టి లకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎస్సి, ఎస్టిల సంక్షేమం కోసం జిల్లాలో చేపట్టిన కార్యక్రమాలు వసతి గృహాల సమస్యల కోసం పరిష్కారం కోసం చేపట్టిన కార్యక్రమాలను జిల్లా అదనపు కలెక్టర్, ఎస్సి, ఎస్టి కమిషన్ చైర్మన్ కు వివరించారు. జిల్లాలో ఉన్న సమస్యలను త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ సమీక్షలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, డిఆర్ఓ సంగీత, డిసిపిలు సత్యనారాయణ, పూర్ణచంద్రరావు, ఉదయ్ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రామరావ్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి రామావేశ్వరి దేవి, జిల్లా పరిషత్ సిఈఓ కృష్ణారెడ్డి, ఆర్డీఓలు చంద్రకళ, వెంకట్ రెడ్డి, సరిత తహాసీల్దారులు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా అధికారులు కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఏడుపాయల హుండీ ఆదాయం రూ.29.92 లక్షలు

అక్షరవిజేత,పాపన్నపేట
ఏడుపాయల వనదుర్గాభవానీ మాత అమ్మవారి హుండీ ఆదాయం రూ.29.92 లక్షలు వచ్చింది. ఇటీవల సింగూర్ నీటిని వదలడం, భారీ వర్షాలతో చాలా రోజుల పాటు దుర్గమ్మ అమ్మవారి ప్రధాన ఆలయం మూసివేసిన విషయం విదితమే. 101 రోజుల అమ్మ వారి హుండీ ఆదాయం రూ.29లక్షల 92 వేల 712 వచ్చింది. గురువారం అమ్మవారి హుండీని ఆలయ కార్యనిర్వహన అధికారి చంద్రశేఖర్, సులోచన, మెదక్ ఇండియన్ బ్యాంక్ సిబ్బంది, శ్రీ వెంకట అన్నమాచార్య సేవా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో లెక్కించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, పోలీసులు, సేవాసమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కెటిఆర్ పై కక్ష్య సాధింపు చర్యలను ఖండిస్తున్నాం.

### ప్రజల దృష్టిని మరల్చేందుకు కక్ష్యపూరిత రాజకీయాలకు కాంగ్రెస్ తెరలేపింది.

### ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ మాజీ వైస్ చేర్మెన్ ఆకుల యాదగిరి.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-



బిఅరెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పై కక్ష్య సాధింపు చర్యలను ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ మాజీ వైస్ చేర్మెన్ ఆకుల యాదగిరి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి అవినీతి జరగని ఫార్ములా ఈ కార్ రేస్ లో విచారణకు ఏసీబీ అనుమతి ఇస్తూ గవర్నర్ అనుమతి తెలపడంతో కాంగ్రెస్, బీజేపీలు బిఆర్ఎస్ పార్టీ పై కలిసి కుట్రలు చేస్తున్నాయనేది తేటతెల్లామైంది అన్నారు. బిఆర్ఎస్ పార్టీని కట్టడి చేయడానికి కేటీఆర్ ని ఎదుర్కోవడానికి రేవంత్ రెడ్డి, బిజెపి పార్టీ కలిసి పనిచేస్తున్నాయి. ఇచ్చిన హామీలు అమలు చేయలేక ప్రజలలో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేఖత వచ్చినపుడు, ఎలక్షన్ లు వచ్చినపుడు ఇలాంటి కేసుల అంశాన్ని తెరపైకి తెచ్చి రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాడు, 2 సంవత్సరాలుగా ఫార్ములా ఈ రేస్ పై విచారణ పేరుతో కొండను తవ్వి ఎలుకను పట్టలేకపోయారు. ఇప్పుడు మళ్ళీ స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ వైఫల్యాల నుండి ప్రజల దృష్టిని మరల్చేందుకు కక్ష్యపూరిత రాజకీయాలకు కాంగ్రెస్ తెరలేపింది. అందులో భాగంగానే విచారణ పేరిట కేటీఆర్ ను ఇబ్బంది పెట్టాలని రేవంత్ రెడ్డి చూస్తున్నాడు అన్నారు. ఫార్ములా ఈ కార్ రేస్ తో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ని పెంచి కేటీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ వ్యాప్తం చేశారన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో నాసా కాంటెస్ట్ ప్రోగ్రాం కిట్ల పంపిణీ.

## -నాసా కాంటెస్ట్ ప్రోగ్రాంకు 213 మంది విద్యార్థులు ఎంపిక.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
ఆదిభట్ల శ్రీ చైతన్య పాఠశాలలో నాసా కాంటెస్ట్ ప్రోగ్రాంలో ఎంపికైన 213 మంది విద్యార్థులకు నాసా కిట్లను పంపిణీ చేశారని దిల్ సుఖ్ నగర్ శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం, టి.సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించగా డాక్టర్ కె.రామ్మోహన్ రావు ప్రొఫెసర్ శ్రీ ఇందూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో విజ్ఞాన శాస్త్రం సాంకేతిక రంగాలలో నైపుణ్యం పెంపొందించుకోవడం ద్వారా ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. నాసా కాంటెస్ట్ కు ఎంపిక కావడం గర్వకారణం అని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం ఇంకా పెద్ద విజయాలను సాధించాలని సూచించారు. అనంతరం ఎంపికైన 213 మంది విద్యార్థులకు నాసా కిట్లును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వెంకటరెడ్డి, రవీందర్ రెడ్డి, కోఆర్డినేటర్స్ రవికుమార్, పుల్లారావు, శ్రీ చైతన్య పాఠశాల ఆదిభట్ల ప్రిన్సిపల్ సతీష్, హుస్సేన్, వైస్ ప్రిన్సిపల్స్ చంద్రశేఖర్, వాహిని, డీన్లు మహిపాల్, సాయికుమార్, ఏవోలు వెంకటేశం, ఇస్మాయిల్, ఇన్చార్జులు, జోన్ నాసా మెంటర్ సంతోష్, నాసా ఇన్చార్జిలు సైదులు, శ్రావణ్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# గజ్వేల్ మండల ఫోటో అండ్ వీడియోగ్రాఫర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



అక్షర విజేత గజ్వేల్:
సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని పురాతన దేవాలయం సీతారామ ఉమామహేశ్వరాలయంలో గజ్వేల్ మండలం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల సంఘం ఎన్నికలు అట్టహాసంగా నిర్వహించారు.ఈ సీనియర్ ఫోటోగ్రాఫర్ల సహకారంతో ఎన్నికలు నిర్వహించారు.నూతన అధ్యక్షులు బొల్లిబుత్తుల నాగరాజు, ఉపాధ్యక్షులు డబ్బేట సురేష్, క్యాషియర్ అల్వాల యాదగిరి, సహాయ కార్యదర్శి బండారు మహేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బొల్లిబత్తుల నాగరాజు మాట్లాడుతూ మాపై నమ్మకంతో ఏకగ్రీవం చేసి ఈ పదవులు అప్పగించినందుకు సీనియర్ ఫోటోగ్రాఫర్లకు, తోటి ఫోటోగ్రాఫర్లైన మిత్రులకు అభినందనలు తెలిపారు. మా విధి నిర్వహణలో ఎలాంటి పక్షపాతం లేకుండా అందరికీ సమన్యాయం చేస్తామని ప్రమాణస్వీకారం చేస్తున్నామని తెలిపారు. అలాగే ఎన్నికలు సజావుగా సాగడానికి సహాయపడిన తోటి మిత్రులకు రుణపడి ఉంటామని తెలిపారు.

# యశ్వంత్ సాయి తేజ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు, వృద్ధులకు నిత్యవసరాలు బట్టలు పంపిణీ

## -ఘనంగా యశ్వంత్ సాయి తేజ నాల్గవ వర్ధంతి వేడుకలు











గుడ్లూరు,
గుడ్లూరు మండల కేంద్రంలో యశ్వంత్ సాయి తేజ మెమోరియల్ ట్రస్టు నిర్వాహకులు అద్దంకి అజయ్ బాబు తనయుడు యశ్వంత్ సాయి తేజ నాలుగవ వర్ధంతిని పురస్కరించుకొని వారి నివాసం వద్ద ఏర్పాటు చేసిన వర్ధంతి సభలో అజయ్ బాబు బంధువులు,మిత్రులు పాల్గొని యశ్వంత్ సాయి తేజకి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమంనకు వచ్చిన పెద్దలు మాట్లాడుతూ చేతికి వచ్చిన కుమారుడు చనిపోయిన కష్టకాలంలో కూడా కృంగిపోకుండా నలుగురికి చేయూతనివ్వాలని దృఢ సంకల్పంతో అజయ్ బాబు ప్రతి ఏటా తన కుమారుని యొక్క జయంతి సందర్భంగా అనాథ ఆశ్రమాలలో అన్నదానాలు మరియు వర్ధంతి సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు బట్టలు, కొంతమంది మహిళలకు చీరలు,వృద్ధులకు దుప్పట్లు అలాగే పేద కుటుంబాలకు నిత్యావసర వస్తువులు అందిస్తున్నారు, అలాగే పదవ తరగతి పరీక్షల్లో అత్యున్నతమైనటువంటి మార్పులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించటం ఇంకా మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ తమ దాతృత్వాన్ని చాటుకుంటున్నారు అని తెలియ చేసారు. ట్రస్టు నిర్వాహకులు అజయ్ బాబు మాట్లాడుతూ మా కుమారుని జ్ఞాపకార్థం నేను ఏర్పాటు చేసిన ట్రస్టు ద్వారా మా ట్రస్ట్ సభ్యుల సహకారంతో, మరియు మా కుటుంబ సభ్యుల సహకారం తో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయగలుగుతున్నానని తెలియచేసారు., ఈ కార్యక్రమంలో అభ్యుదయ స్కూల్ హెడ్ మాస్టర్ పి. కాలగా రెడ్డి అలాగే ఏసుబాబు ఆ స్కూల్ ఉపాధ్యాయుడు ఈనాడు పత్రిక విలేఖరి భరద్వాజ , దామా వెంకటేశ్వర్లు తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు ఉన్న%శీ%.వెంకటేశ్వర్లు రావూరి వేణుగోపాల్, మేకల మాల్యాద్రి, అతంటి శ్రీనివాసులు, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు జొన్నలగడ్డ. రమణమ్మ,ఎయిర్టెల్ చిన్న, స్కంద పురి జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గుర్రం ఆదినారాయణ, సభ్యులు సుదర్శి నాగేశ్వరరావు, బోయల్ల మురళి, ఐఆర్టీలు శరత్, వెంకటేశ్వర్లు , అజయ్ బాబు బంధుమిత్రులు, అభ్యుదయ స్కూల్ టీచర్స్,స్కూలు విద్యార్థిని విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ద్వారా గుడ్లూరు మండల కేంద్రంలో ఉన్నటువంటి భాదీరుల స్కూలు లో చదువుతున్న 20 మంది విద్యార్థిని విద్యార్థులకు నూతన వస్త్రాలను మరియు 25 మంది మహిళలకు చీరలు 25 వృద్ధులకు దుప్పట్లు అలాగే 25 పేద కుటుంబాలకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ ట్రస్ట్ తరపున నిర్వహించిన ఈ కార్యక్రమముకు సహకరించిన దాతలు అందరికి మరియు ఈ కార్యక్రమముకు విచ్చేసి ఈ కార్యక్రమమును జయప్రదము చేసిన అందరికి "యశ్వంత్ సాయితేజ మెమోరియల్ ట్రస్ట్" తరపున అద్దంకి అజయ్ బాబు హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేసారు.






# అంకితభావంతో సేవ చేయాలి

## -విజయవంతంగా కొనసాగుతున్న ఎన్ ఎస్ ఎస్ శిబిరం



అక్షరవిజేత,పాపన్నపేట
అంకితభావంతో సేవ చేయాలని ఎన్ ఎస్ ఎస్ క్యాంప్ ప్రోగ్రాం అధికారి జూలకంటి శ్రీనివాస్ సూచించారు. సైకాలాజిస్ట్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ ఉన్నత స్థాయికి వెళ్లిన, ఉన్న ఊరిని మరవద్దన్నారు. సేవ లో అంకిత భావం ఉండాలని పేర్కొన్నారు. విద్యార్థి కౌన్సిలర్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ మానసిక ఒత్తిడికి గురికాకుండా టెలిమానస్ ఉపయోగపడుతుందన్నారు. జువాలజీ లెక్చరర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ శారీరక మానసిక రుగ్మతలకు గురికావద్దన్నారు. తెలుగు లెక్చరర్ నవీన్ మాట్లాడుతూ కళాత్మకత వాలంటీర్లకు తప్పనిసరి అని పేర్కొన్నారు. రాష్ట్ర జాతీయ క్యాంపులకు వెళ్ళాలి అంటె వాలీటర్లకు ఏదో ఒక కల తప్పనిసరి అని తెలియ జేశారు.రాత్రి ఆట పాటలతో ఎన్ ఎస్ ఎస్ క్యాంపును అలరించారు. పిఓ జూలకంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు.

# కోటి సంతకాల సేకరణ



ఉలవపాడు,
మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కందుకూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుర్ర మధుసూదన్ యాదవ్ సూచనల మేరకు మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఉలవపాడు మండల వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉలవపాడు మండల అధ్యక్షుడు నన్నం పోతురాజు, రాష్ట్ర నాయకులు వెలిచెర్ల ధనకోటి, జిల్లా నాయకులు అమ్మనబ్రోలు బ్రహ్మయ్య, జమ్ము మాధవ, వెలిచెర్ల చంద్రశేఖర్, నియోజకవర్గ నాయకులు, సయ్యద్ ఫాజిల్, మండల నాయకులు సయ్యద్ దస్తగిరి సాహెబ్, జంపని అనురాధ, ప్రేమ్ నాథ్, సయ్యద్ సుల్తాన్ షరీఫ్, మండల నాయకులు మనం సుబ్బారావు, సన్నెబోయిన సుధాకర్, కొత్త రమణారెడ్డి, దాసరి తిరుపాలు, దాసరి రాము, మండల సోషల్ మీడియా ఆలూరి మధు, ఇతర పార్టీ నాయకులు అభిమానులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, మరియు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

## వనపర్తి జిల్లాలో ఓ ప్రభుత్వ ఉద్యోగికి అధికారికి



# రైస్ మిల్ వ్యాపారి

# ఫోన్ నుండి బెదిరింపులు

**-వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) X రైస్ మిల్లర్**

**-ప్రభుత్వ సెంటర్ లు ఉన్న రైస్ మిల్ లో కాంట ఎలా చేస్తారని మిల్లర్ ను ప్రశ్నించిన ఏఈఓ..**

**-కొనుగోలు కేంద్రంలో ధాన్యం అమ్మినట్లు టోకెన్ ఇవ్వాలని ఏఈఓ పై ఒత్తిడి.**

**-ఊర్లోకి రా..అని ఏఈఓ పై మిల్లర్ ఫోన్లో నుండి కొందరు దురుసుగా ప్రవర్తించిన వైనం..**

**-జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏఈఓ లం కలసి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తాం..-బుద్దారం ఏఈఓ జయప్రకాశ్**

అక్షర విజేత గోపాల్పేట్, రేవల్లి
దొరికిన కాడికి దోచుకుంటున్న అవినీతి పరులకు చట్టం చుట్టమైందా అంటే నిజంగానే చుట్టమైందనుకోవాల్సిందే..క్షేత్ర స్థాయిలో ఉద్యోగం చేస్తున్న అధికారులకు అడుగడుగునా బెదిరింపులు ఎదురవుతున్నాయి..పూర్తి వివరాల్లోకి వెళ్ళితే వనపర్తి జిల్లా గోపాలపేట మండలం బుద్దారం గ్రామంలో వ్యవసాయ విస్తరణ అధికారి జయ ప్రకాష్ విధులు నిర్వహిస్తున్నాడు.ఎప్పటిలాగా ప్రతి సీజన్ లో ప్రభుత్వం వద్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం కొంటుంది. రైతులు తమ ధాన్యం కాంట అయిన తర్వాత ఏఈఓ తో టోకెన్ తీసుకుంటారు.రైతులు తమ ధాన్యాన్ని గ్రామంలోని ఓ రైస్ మిల్లు దగ్గర ఆరబోసుకున్నారు. ఆరబెట్టిన అనంతరం ఏఈఓ దగ్గరకు టోకెన్ కోసం వెళ్లిన రైతును వరి ధాన్యం ఎక్కడ ఏ సెంటర్ దగ్గర పోశావు, ఎన్ని బ్యాగులు అయ్యాయి ఎవరు కాంట చేశారు అని అడగగా ఆ రైతు గ్రామంలోని ఓ మిల్లు దగ్గర పోశాను, ఆ మిల్లు యజమాని కాంట చేశాడని ఏఈఓ కు తెలిపాడు. టోకెన్ అలా ఇవ్వడానికి కుదరదు, ఏదైనా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో అమ్మితేనే టోకెన్ ఇస్తాము అన్నాడు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల దగ్గరనే అమ్మాలని పెట్టింది. కానీ నిబంధనలకు వ్యతిరేకంగా మిల్లర్ యజమాని రైస్ మిల్లు దగ్గర కొనుగోలు కేంద్రం వాళ్ళు కాంట చేయకముందే మిల్లు యాజమానే పోసిన ధాన్యాన్ని కాంట చేసి వడ్లు తీసుకుంటాడని సమాచారం అందడంతో రైస్ మిల్లు యజమానికి ఏఈఓ ఫోన్ చేసి మాట్లాడగా ఫోన్ స్పీకర్ ఆన్ చేసి కొంతమంది రైతులను పోగు చేసి ఫోన్లో ఏఈఓ ను దురుసుగా ప్రవర్తిస్తూ తిట్టించి నీవు ఊరికి రా.. ఉద్యోగం ఎలా చేస్తావో.. నేను తర్వాత ట్రక్ షీట్ తీసుకుంటా టోకెన్ ఇవ్వు అని ఫోన్లో బెదిరించారని ఏఈఓ తెలిపాడు. రైస్ మిల్ యజమాని తనకు అనుకూలంగా ఉన్న రైతులతో పొలం పాస్ బుక్కులు, అకౌంట్ జిరాక్స్ లు తీసుకొని దొడ్డిదారిన వచ్చే ధాన్యాన్ని రైతులతో తీసుకున్న పాస్ బుక్కుల ఆధారంగా తమ ఖాతాలో కోట్ల రూపాయలు వేసుకొని ప్రభుత్వ ధనాన్ని పక్క దారి పట్టిచ్చి దుర్వినియోగం అవకాశం ఉంది..ఇలా చాలా మంది రైతులు పంట శిస్తు చేయకున్నా కూడా చేసినట్లు సంతకాలు చేయించుకొని నకిలీ ట్రక్ షీట్లు సృష్టిస్తారని తెలిపారు. చివరకు మిల్లర్లు రైస్ మిల్లుల్లో విజిలెన్స్ అధికారులు దాడులు చేసినప్పుడు ధాన్యం చూయించకుండా ఉండటంతో అసలు నిజాలు వెలుగులోకి వచ్చి కింది స్థాయిలో ఉన్న ఏఈఓ లు సస్పెండ్ అవుతారన్నారు.

**జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏఈఓ లం కలసి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తాము**

గ్రామాల్లో జరుగుతున్న అక్రమాలకు ఏఈఓ లను బలి చేస్తున్నారని ఉదాహరణకు బుద్దారం లో ఉన్న ఓ రైస్ మిల్లే కారణమని, ప్రభుత్వాన్ని, అధికారులను మోసం చేస్తూ కోట్ల కొద్దీ ప్రభుత్వ ధనము దుర్వినియోగం చేస్తున్నారని అదే విధంగా ఏఈఓ ను ఫోన్లో బెదిరించిన రైస్ మిల్ యజమానిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు..

**ఈ విషయంపై**

**ఇరువురిని వివరణ కోరగా..!**

ఏఈఓ జయప్రకాష్ బీ రైస్ మిల్ వ్యాపారి బెదిరింపు మాటలు వాస్తవమే అని ఆయన అన్నారు రైస్ మిల్ వ్యాపారి మధుకర్బీలినేను ఏఈఓ జయప్రకాష్ ని ఎలాంటి బెదిరింపు మాటలు మాట్లాడలేదని ఆయన తెలిపారు





# కృతిశెట్టి కెరీర్‌ని మార్చే రిలీజ్ లతో!

టాలీవుడ్ లో కృతిశెట్టి కెరీర్ ఎలా సాగిందన్నది చెప్పాల్సిన పనిలేదు. అమ్మడు అందం, అభినయంతో తిరుగులేని నాయికగా ఎదుగుతుందని భావించారు. కానీ సాగసరి కెరీర్ అందుకు భిన్నంగా సాగింది. తెలుగు అవకాశాలు తగ్గడంతో? తమిళ, మలయాళ చిత్రాలపై దృష్టి పెట్టింది. మాలీవుడ్ లో మాత్రం అమ్మడికి గ్రాండ్ లాంచింగ్ దక్కింది. గతేడాది రిలీజ్ అయిన %-%ఏఆర్ ఎమ్%-% తో మంచి విజయం అందుకుంది. ఆ సినిమా ఏకంగా అమ్మడిని 100 కోట్ల క్లబ్లో కూర్చోబెట్టింది. కానీ ఆ తర్వాత అక్కడే కొత్త అవకాశాలు అందుకోవడంలో మాత్రం వెనుకబడే ఉంది. % %ఏ ఆర్ ఎమ్%-% తర్వాత ఇంత వరకూ మళ్లీ మరో సినిమాకు సైన్ చేయలేదు. కోలీవుడ్ లో మాత్రం రెండు సినిమాలు చేస్తోంది. కస్టడీ తో తమిళ్ లో లాంచ్ అయినా? ఆశించిన ఫలితావ్వలేదు. దీంతో ఇదే ఏడాది లవ్ ఇన్సురెన్స్ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రావడానికి రెడీ అవుతుంది. ఇందులో ప్రదీప్ రంగనాద్ కు జోడీగా నటిస్తోంది. నయనతార గెస్ట్ అప్పిరియన్స్ ఇస్తుండగా విగ్నేష్ శివన్ దర్శకత్వం వహిస్తోన్న చిత్రమిది. ప్రస్తుతం ప్రదీప్ రంగనాథ్ పుల్ ఫామ్ లో ఉన్నాడు. ఇప్పటికే విజయాలతో హ్యాట్రిక్ నమోదు చేసాడు. సక్సెస్ అయితే కొత్త ఛాన్సులు: తమిళ నటుడైనా తెలుగులోనే యువ హీరోకి మంచి ఫాలోయింగ్ ఉంది. యూత్ పుల్ కాన్సెప్ట్ లతో యువతకు బాగా రీచ్ అయ్యాడు. దీంతో ఈ సినిమాపై బేబమ్మ కూడా చాలా ఆశలు పెట్టుకుంది. ఈ సినిమా అమ్మడికి రెండు భాషల్లోనూ కలిసొచ్చే చిత్రం. తెలుగులో హిట్ అందుకుని చాలా కాలమవుతుంది. ఇక్కడ మళ్లీ నటిగా బిజీ అవ్వాలని ఆశపడుతుంది. గత సినిమా ఫలితాలు ఎలా ఉన్నా? ఈ సినిమాతో ఎలాగైనా హిట్ అందుకుని బిజీ నాయికగా మారాలని చూస్తోంది. సక్సెస్ అయితే కోలీవుడ్ లోనూ అమ్మడికి మంచి ప్రోత్సాహం లభిస్తుంది. స్టార్ లీగ్ లో ఛాన్స్ ఉందా: ఈ సినిమాతో పాటు కార్తీ సరసన వా వాత్తయార్ లోనటిస్తోంది. ఈసినిమాపై కూడా అంచనాలు భారీగా ఉన్నాయి. అమ్మడి కిట్టీలో ఇదో బిగ్ ప్రాజెక్ట్ గా చెప్పొచ్చు. ఈ సినిమా విజయం సాధిస్తే అక్కడ స్టార్ హీరోలకు జోడీగా ఛాన్స్ వచ్చే అవకాశం ఉంది. ఆ రకంగా ఈ చిత్రం కూడా అమ్మడికి అక్కడ కీలకమనే చెప్పాలి. లవ్ ఇన్సురెన్స్ కంపెనీ వా వాత్తయార్%-% వచ్చే నెలలోనే ప్రేక్షకుల ముందుకొస్తున్నాయి. ఏడాది ముగింపు వేళ అమ్మడికి ఈ రెండు సిని మాలు ఏ మేర కలిసొస్తాయి? అన్నది చూడాలి. అలాగే %-%జెన్నీ%-% అనే మరో తమిళ చిత్రంలోనూ నటిస్తోంది. ఈ సినిమా షూటింగ్ దశలో ఉందిద



# 'ది గర్ల్ ఫ్రెండ్' నా హృదయంలో నిలిచిపోయే సినిమా: -అను ఇమ్మాన్యుయేల్

**'ది గర్ల్‌ఫ్రెండ్' సినిమా తనకు ఎంతో ప్రత్యేకమని చెప్పిన అను ఇమ్మాన్యుయేల్**

**దుర్గ పాత్ర చిన్నదే అయినా అరుదైన సంతృప్తిని ఇచ్చిందని వెల్లడి**

**రష్మిక నిజాయతీ, ఆప్యాయత సెట్‌లో ప్రతి క్షణాన్ని గుర్తుండిపోయేలా చేశాయన్న అను**

**ఇంత అందంగా నన్ను ఏ సినిమాలోనూ చూపించలేదన్న నటి**

**మహిళల పాత్రలను లోతుగా రాసిన దర్శకుడు రాహుల్‌కు ప్రత్యేక ధన్యవాదాలు**

రష్మిక మందన్న ప్రధాన పాత్రలో నటించిన 'ది గర్ల్‌ఫ్రెండ్' చిత్రంలో కీలకమైన దుర్గ పాత్ర పోషించిన నటి అను ఇమ్మాన్యుయేల్, ఈ సినిమా తన హృదయంలో ఎప్పటికీ ప్రత్యేకంగా నిలిచిపోతుందని అన్నారు. ఈ చిత్రం విడుదలైన సందర్భంగా, చిత్ర యూనిట్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక భావోద్వేగపూరితమైన పోస్ట్ చేశారు."ది గర్ల్‌ఫ్రెండ్ నాకు ఎప్పుడూ ప్రత్యేకమే. దుర్గ పాత్ర నిడివి తక్కువే అయినా, అది నాకు అరుదుగా లభించే ఒక పరిపూర్ణమైన సంతృప్తిని ఇచ్చింది. ఆ పాత్రలో ఒక నిశ్శబ్దమైన బలం ఉంది. మాటల కన్నా మౌనంతోనే ఎక్కువగా మాట్లాడే తత్వం అది. ఆ పాత్రకు జీవం పోసే క్రమంలో, నాలో నేను కూడా ఒక కొత్త కోణాన్ని కనుగొన్నాను" అని అను తన పోస్ట్‌లో పేర్కొన్నారు.ఇంత ముఖ్యమైన పాత్రకు తనను నమ్మినందుకు దర్శకుడు రాహుల్ రవీంద్రన్‌కు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. "మహిళల పాత్రలను ఇంత నిజాయతీగా, లోతుగా రాసినందుకు మీకు ధన్యవాదాలు. ఈ పాత్రలో నటించేటప్పుడు మీరు అక్షరాలా నా చేయి పట్టుకుని నడిపించారు. మీతో ప్రతి సంభాషణా ఎంతో అద్భుతంగా అనిపించింది" అని రాహుల్‌ను ఉద్దేశించి రాశారు.

ఈ చిత్రంలో కథానాయికగా నటించిన రష్మిక మందన్నపై కూడా అను ప్రశంసలు కురిపించారు. రష్మిక ఆప్యాయత, నిజాయతీ సెట్‌లో ప్రతి క్షణాన్ని గుర్తుండిపోయేలా చేశాయని చెబుతూ, "నువ్వు ఎప్పుడూ అన్నింటిలోనూ ఉత్తమమైనది పొందాలి" అని ఆమెను అభినందించారు. హీరో దీక్షిత్ శెట్టితో పాటు ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణులకు కూడా ఆమె ధన్యవాదాలు తెలిపారు.

మహిళల భావోద్వేగాలను, పోరాటాలను తెరపైకి తీసుకొచ్చే చిత్రాన్ని నిర్మించిన నిర్మాతలకు, దుర్గ పాత్రకు తనను సూచించినందుకు కృతజ్ఞతలు చెప్పారు. సినిమాటోగ్రాఫర్ కృష్ణన్ వసంత్ పనితనాన్ని ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, "నేను ఏ సినిమాలోనూ ఇంత అందంగా కనిపించలేదు సర్. మీరు క్లైమాక్స్‌ను చిత్రీకరించిన విధానం అద్భుతం" అని కొనియాడారు.చివరగా, ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలుపుతూ, "మీ ప్రేమ నన్ను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. మీరు దుర్గ పాత్రను, ఈ కథను ఆదరించిన తీరు చూస్తుంటే, మనం ఎందుకు ఈ పని చేస్తున్నామో గుర్తుకువస్తోంది. కొన్ని పాత్రలు తెరపై చిన్నవిగా కనిపించినా, అవి హృదయాలపై చెరగని ముద్ర వేస్తాయి. ఎప్పటికీ రుణపడి ఉంటాను" అని అను ఇమ్మాన్యుయేల్ తన పోస్ట్ ముగించారు.

# కశ్మీర్‌లో వాలిన అనుమానం పక్షి




సిద్దు జొన్నలగడ్డ నటించిన డీజే టిల్లు సినిమాతో రైటర్ కమ్ డైరెక్టర్‌గా గ్రాండ్ ఎంట్రీ ఇచ్చాడు విమల్ కృష్ణ. తాజాగా విమల్ కృష్ణ మరో క్రేజీ ఎంటర్‌టైనర్‌తో వినోదాన్ని అందించేందుకు రెడీ అవుతున్నాడు. రాగ్ మయూర్, మెరిన్ ఫిలిప్ లీడ్ రోల్స్‌లో నటిస్తోన్న చిత్రం అనుమాన పక్షి. ఈ మూవీ టీం కశ్మీర్ షెడ్యూల్ పూర్తి చేసుకుంది. జీరో అనుమానంతో కశ్మీర్ షెడ్యూల్ పూర్తయిందంటూ ట్వీట్ చేశారు మేకర్స్. ఈ సందర్భంగా షూటింగ్ లొకేషన్‌లో రాగ్‌మయూర్ అండ్ టీం దిగిన ఫొటోలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ చిత్రాన్ని చిలకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చిలకా, రాజేశ్ జగ్‌తియాని, హిరాచంద్ దండ్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఆ ఒక్కటి అడక్కు తర్వాత చిలకా ప్రొడక్షన్స్ బ్యానర్‌లో వస్తోన్న సినిమా కావడంతో క్యూరియాసిటీ పెరిగిపోతుంది. ఫన్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ చిత్రానికి శ్రీచరణ్ పాకాల మ్యూజిక్ కంపోజర్‌గా పనిచేస్తున్నాడు. ప్రిన్స్ సెసిల్, చరిత్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సునీల్ కుమార్ నామా సినిమాటోగ్రఫర్‌గా వ్యవహరిస్తున్న ఈ చిత్రం త్వరలోనే థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది.

# దిగ్గజ ఆటగాళ్ల రికార్డును బద్దలుగొట్టిన బాబర్ ఆజం

**-అంతర్జాతీయ క్రికెట్‌లో 15 వేల పరుగులు పూర్తి చేసిన బాబర్ ఆజమ్-ఈ ఘనత సాధించిన ఐదో పాకిస్థాన్ క్రికెటర్‌గా రికార్డు**

**-దక్షిణాఫ్రికాతో మూడో వన్డేలో ఈ మైలురాయిని అందుకున్న పాక్ కెప్టెన్ -స్పిన్నర్ అబ్రార్ అహ్మద్ మ్యాజిక్‌తో దక్షిణాఫ్రికా 143 పరుగులకే ఆలౌట్**

**-సయీమ్ అయూబ్ మెరుపు ఇన్నింగ్స్‌తో పాకిస్థాన్ ఘనవిజయం-సొంతగడ్డపై దక్షిణాఫ్రికాను తొలిసారి వన్డే సిరీస్‌లో ఓడించిన పాక్**

పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజమ్ తన కీర్తి కిరీటంలో మరో కలికితురాయిని చేర్చుకున్నాడు. ఆధునిక క్రికెట్‌లో అత్యంత నిలకడైన ఆటగాళ్లలో ఒకడైన బాబర్, అంతర్జాతీయ క్రికెట్‌లో 15,000 పరుగుల మైలురాయిని అందుకుని దిగ్గజాల సరసన నిలిచాడు. ఈ చారిత్రక ఘనతకు తోడు, అతడి నాయకత్వంలో పాకిస్థాన్ జట్టు దక్షిణాఫ్రికాపై సొంతగడ్డపై తొలిసారి వన్డే సిరీస్ గెలిచి చరిత్ర సృష్టించింది. శనివారం జరిగిన నిర్ణయాత్మక మూడో వన్డేలో పాక్ 7 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది.

**దిగ్గజాల సరసన బాబర్**

దక్షిణాఫ్రికాతో జరిగిన మూడో వన్డేలో 27 పరుగులు చేసిన బాబర్ అజమ్, దురదృష్టవశాత్తు రనౌట్‌గా వెనుదిరిగినా, అంతకుముందే ఓ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో 15 వేల పరుగుల మార్కును దాటాడు. తద్వారా ఈ ఘనత సాధించిన ఐదో పాకిస్థాన్ క్రికెటర్‌గా నిలిచాడు. ఇంతకుముందు ఇంజమామ్-ఉల్-హక్ (20,580), యూనిస్ ఖాన్ (17,790), మహ్మద్ యూసుఫ్ (17,300), జావేద్ మియాందాద్ (16,213) మాత్రమే ఈ క్లబ్‌లో ఉన్నారు. తన 329వ అంతర్జాతీయ మ్యాచ్‌లో ఈ ఫీట్ సాధించిన బాబర్, ఇప్పటివరకు 45.46 సగటుతో 31 సెంచరీలు, 104 అర్ధశతకాలతో 15,004 పరుగులు పూర్తి చేశాడు.

**పాక్ స్పిన్నర్ల మాయాజాలం**

అంతకుముందు, టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్న పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజమ్ నమ్మకాన్ని బౌలర్లు నిలబెట్టారు. ముఖ్యంగా, మిస్టరీ స్పిన్నర్ అబ్రార్ అహ్మద్ తన మాయాజాలంతో సఫారీ బ్యాటింగ్ ఆర్డర్‌ను కకావికలం చేశాడు. కేవలం 27 పరుగులిచ్చి 4 కీలక వికెట్లు పడగొట్టాడు. అతనికి మహ్మద్ నవాజ్ (2/31), సల్మాన్ అఘా (2/18) తోడవడంతో దక్షిణాఫ్రికా 37.5 ఓవర్లలో 143 పరుగులకే కుప్పకూలింది. సఫారీ జట్టులో టోనీ డి జోర్జి (38) టాప్ స్కోరర్‌గా నిలిచాడు.

**సయీమ్ మెరుపులు.. సునాయాస విజయం**

స్వల్ప లక్ష్య ఛేదనలో పాకిస్థాన్‌కు ఆరంభంలోనే షాక్ తగిలింది. ఓపెనర్ ఫఖర్ జమాన్ డకౌట్‌గా వెనుదిరిగాడు. అయితే, మరో యువ ఓపెనర్ సయీమ్ అయూబ్ అద్భుతమైన ఇన్నింగ్స్‌తో జట్టును ఆదుకున్నాడు. కేవలం 70 బంతుల్లో 11 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 77 పరుగులు చేసి పాక్ విజయాన్ని ఖాయం చేశాడు. అనంతరం కెప్టెన్ బాబర్ (27), మహ్మద్ రిజ్వాన్ (32లి) తమ వంతు పాత్ర పోషించడంతో పాకిస్థాన్ 25 ఓవర్లలోనే 3 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఈ విజయంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-1 తేడాతో పాకిస్థాన్ కైవసం చేసుకుంది. అద్భుత బౌలింగ్‌తో దక్షిణాఫ్రికా పతనాన్ని శాసించిన అబ్రార్ అహ్మద్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది

